https://prajapratibha.com
RNI : APTEL 2013/54721
# ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
సంపుటి 13 | సంచిక 217 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దాసూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 13
ఆంధ్రప్రదేశ్
Published from Andhra Pradesh & Telangana
మంగళవారం, ఏప్రిల్ 14, 2026

## ఓటు కోసం బయోమెట్రిక్ విధానం..

**కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు**

ఐరిస్ బయోమెట్రిక్, ఫింగర్ ప్రింట్ విధానాలను ప్రవేశపెట్టాలని పిటిషన్

ఈ అభ్యర్థనపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకారం

02



## 'మీ స్వరం శాశ్వతం'..

**ఆశా భోంస్లేకు సైకత శిల్పంతో శ్రద్ధాంజలి**

ఒడిశా పూరీ తీరంలో రూపొందించిన సుదర్శన్ పట్నాయక్

ఆశా జీ చిత్రంతో పాటు గ్రామఫోన్ రికార్డు ఆకృతి

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న శిల్పం ఫోటోలు




**ఒడిశా, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):** ప్రముఖ గాయని ఆశా భోంస్లే మృతికి దేశవ్యాప్తంగా సంగీత ప్రియులు నివాళు లర్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయంగా పేరొందిన మిగతా 2లో..




# నెలాఖరులోగా డీ-రెగ్యులేషన్ ఫేజ్-2

**దరఖాస్తు నుంచి అనుమతుల వరకు ఆన్‌లైన్**

**కేంద్ర కార్యదర్శి సందీప్ పౌండ్రిక్ బృందంతో సీఎం సమీక్ష**





**అమరావతి, ఏప్రిల్13 (ప్రజా ప్రతిభ):** మే నెలాఖరులోగా డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 అమల్లోకి వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు అన్నారు. దరఖాస్తు నుంచి అనుమతుల వరకు వివరాలన్నీ ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఉక్కు మంత్రిత్వశాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్ నేతృత్వంలోని కేంద్ర ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రతిపాదిత డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 విధానాలపై చర్చించారు. పరిశ్రమల ఏర్పాటులో వేగం, అనుమతుల సులభతరంపై మాట్లాడారు. కేంద్రం రూపొందించిన ప్రతిపాదనలను సందీప్ పౌండ్రిక్.. మిగతా 2లో..

## అమరావతి బిల్లుకు రాజముద్ర..

**రాష్ట్రపతి ముర్ముకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి లోకేశ్, ఎంపీలు**

ఇటీవల పార్లమెంటు ఉభయ సభల్లో అమరావతి చట్టబద్ధత బిల్లుకు ఆమోదం

రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ

రైతుల త్యాగాలను, సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని రాష్ట్రపతి ప్రశంసించారని లోకేశ్ వెల్లడి

అమరావతి ప్రస్థానంపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను రాష్ట్రపతికి అందజేత

02



## శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా రైలు

**హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్**



**శ్రీకాకుళం, ఏప్రిల్13 (ప్రజా ప్రతిభ):** శ్రీకాకుళం జిల్లావాసుల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది. శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా మొదటి రెగ్యులర్ రైలు ప్రారంభమైంది. హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. రూ.35 కోట్లతో మిగతా 2లో..

## పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు

**ఇరాన్‌పై దాడికి ట్రంప్, ఇజ్రాయిల్ సమాలోచనలు**

ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన



**వాషింగ్టన్, ఏప్రిల్13 (ప్రజా ప్రతిభ):** అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియా మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మరోవైపు, ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించేందుకు అమెరికా, ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్లు వార్తలు రావడం మిగతా 2లో..

## తండ్రి శవం ఉండగానే.. సీఎం కుర్చీ కోసం జగన్ సంతకాలు సేకరించారు


**జగన్‌కు అధికార దాహం ఎక్కువన్న అచ్చెన్నాయుడు**

అమరావతి విషయంలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపాటు

దిగజారుడు రాజకీయాలతో జనాలను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని విమర్శ..



**అమరావతి, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):** వైసీపీ అధినేత జగన్ రాజకీయ శైలిపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జగన్‌కు అధికార దాహం ఎక్కువని విమర్శించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణించిన సమయంలో, తండ్రి శవం పక్కన ఉండగానే ముఖ్యమంత్రి కుర్చీ కోసం జగన్ సంతకాలు సేకరించిన చరిత్రను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని ఎద్దేవా చేశారు. జగన్ కి ఉన్న అధికార పిపాసను చూసే గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని, అందుకే వైసీపీని కేవలం 11 సీట్లకు మిగతా 2లో..




## యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం

**బస్సు, ట్రక్కు ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు మృతి**

**లక్నో, ఏప్రిల్13 (ప్రజా ప్రతిభ):** ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హాపూర్ ప్రాంతంలో బస్సు, ట్రక్కు ఢీకొన్న ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా, ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. పెళ్లి వేడుక నుంచి తిరిగి వస్తున్న ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ముందున్న ట్రక్కును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు తెలిపారు. ఘటన సమాచారం అందిన వెంటనే అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. ఎస్పీ మిగతా 2లో..

## డేటా వినియోగంపై బాబు ప్రత్యేక దృష్టి

**డేటా డ్రివెన్ డిసిషన్ మేకింగ్‌పై ఉన్నతస్థాయి సమీక్ష**





**అమరావతి, ఏప్రిల్13 (ప్రజా ప్రతిభ):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ (సమావేశం జరిగింది. వెలగపూడి సచివాలయంలోని ఆర్‌టిజిఎస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో డేటా డ్రివెన్ డిసిషన్ మేకింగ్‌పై ఉన్నతస్థాయి చర్చ జరిగింది. పాలనలో డేటా వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం, రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ పనితీరును సమీక్షించారు. ముఖ్య శాఖల కార్యదర్శులతో పాటు ÷నాన్స్, ఎ÷-లానింగ్, వెల్ఫేర్ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డేటా లేక్ నిర్మాణం, టెక్నాలజీ వినియోగం, డేటా అనలిటిక్స్ ద్వారా నిర్ణయాలు తీసుకునే విధానాలపై చర్చించారు. పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందని సీఎం మిగతా 2లో..

## మరోమారు ఎదురు కాల్పులు

**మహిళా మావోయిస్టు నాయకురాలు మృతి**


అడవుల్లో కొనసాగుతున్న కూంబింగ్



**రాయ్‌పూర్, ఏప్రిల్13 (ప్రజా ప్రతిభ):** ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో మహిళా మావోయిస్టు కమాండర్ రూపీ మృతి చెందారు. కాంకేర్ జిల్లాలోని ఛోటే బెట్టియా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రూపీపై రూ.5 లక్షల బహుమతి ప్రకటించబడినట్లు అధికారులు తెలిపారు. మావోయిస్టులు ఉన్నారనే విశ్వసనీయ సమాచారం ఆధారంగా భద్రతా దళాలు ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా, ఈ సందర్భంగా ఇరుపక్షాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఎన్‌కౌంటర్ అనంతరం రూపీ మృతదేహంతో పాటు ఆయుధాలను మిగతా 2లో..

## మత మార్పిడి జరిగితే 5 ఏళ్లు జైలు శిక్ష

**డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు హెచ్చరిక**



**భీమవరం, ఏప్రిల్13 (ప్రజా ప్రతిభ):** మత మార్పిడి జరిగితే 5 ఏళ్లు జైలు శిక్ష తప్పదని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు హెచ్చరించారు. కొంతమంది మతమార్పిడి విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని రఘురామకృష్ణంరాజు అన్నారు. సోమవారం మత మార్పిళ్లపై రఘురామ మీడియాతో మాట్లాడుతూ.. 'సుప్రీంకోర్టు క్లియర్‌గా చెప్పింది.. ఆర్టికల్ 25 మతం మారే స్వేచ్ఛ ఇచ్చింది. మతతత్వాన్ని మార్చే అధికారం రాజ్యాంగానికి లేదు. దయచేసి హిందూ దళిత సోదరులను మోసం చేయకండి. క్రిస్టియన్‌లకు ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టే హక్కు లేదని అన్నారు. గత నెలలో మిగతా 2లో..

## ఇకపై నిధి పోర్టల్ ద్వారా పెన్షన్ల పంపిణీ


**ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం**

NIDHI

**అమరావతి, ఏప్రిల్13 (ప్రజా ప్రతిభ):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్ల మంజూరు ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకు, జాప్యాన్ని తగ్గించేందుకు మరో కీలక అడుగు వేసింది. ఇకపై రాష్ట్రంలోని అన్ని రకాల పెన్షన్ కేసులను నిధి పోర్టల్ ద్వారా మాత్రమే ప్రాసెస్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఫిజికల్ అప్లికేషన్లకు స్వస్తి చెప్పి, మే 1 నుంచి ఈ కొత్త రూల్ అమలు చేయబోతోంది. ప్రస్తుతం కొనసాగుతున్న కాగితపు దరఖాస్తుల విధానానికి ప్రభుత్వం గడువు విధించింది. ఏప్రిల్ 30, 2026 వరకు అందిన ఫిజికల్ పెన్షన్ ప్రపోజల్స్‌ను మాత్రమే అధికారులు అంగీకరిస్తారు. మే 1, 2026 నుంచి మిగతా 2లో..

https://prajaprathibha.com RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం · తెలుగు దినపత్రిక


# నెలాఖరులోగా డీ-రెగ్యులేషన్ ఫేజ్-2



(మొదటిపేజీ తరువాయి)
ముఖ్యమంత్రి ఎదుట ఉంచారు. ఈ ప్రతిపాదనలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతోనూ సీఎం సమీక్షించారు. పరిశ్రమలకు అనుమతులు, నిబంధనల్లో రాష్ట్రం చాలా ముందుందని సందీప్ పౌండ్రిక్ చెప్పగా.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానం అవలంబిస్తున్నట్లు వెల్లడించారు. డీ-రెగ్యులేషన్ ఫేజ్-3 చేపడుతున్నారా? అని సందీప్ పౌండ్రిక్‌ను సీఎం అడిగారు. జూన్ నెల నుంచి ఫేజ్-3పై పని చేస్తామని ఆయన తెలిపారు. ఫేజ్-3లో టెక్నాలజీ అనుసంధానం, ఏఐ టూల్స్ వినియోగానికి పెద్దపీట వేయాలని సీఎం కోరారు. ప్రస్తుతం 800కు పైగా ఉన్న నిబంధనలను 100 లోపునకు తీసుకురావాలని చంద్రబాబు సూచించారు. ప్రజల భద్రత, పర్యావరణం విషయంలో రాజీపడొద్దన్నారు. వేధింపులు లేకుండా థర్డ్ పార్టీ తనిఖీలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. అటవీ చట్టాలను సరళీకరించాలని కేంద్ర బృందానికి సూచించారు. ఫైర్ సేఫ్టీపై నేషనల్ బిల్డింగ్ కోడ్ స్థానంలో రాష్ట్ర నిబంధనల విషయంలో పలు సూచనలు చేశారు. డబుల్ లైసెన్సింగ్ తరహా పద్ధతులను తప్పించాలన్నారు. ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుంటే జీవితకాలం చెల్లుబాటు అయ్యేలా నిబంధనలు సవరించాలన్నారు. స్టీల్ సెక్రటరీ ప్రతిపాదనలపై రాష్ట్రానికి చెందిన వివిధ శాఖల ఉన్నతాధికారులతోనూ సీఎం సమీక్షించారు. పర్మిషన్లు, లైసెన్సులను




సింగిల్ డిజిట్‌కు పరిమితం చేయాలని సీఎం చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. ప్రజల భద్రత, పర్యావరణం వంటి అంశాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. డబుల్ లైసెన్సింగ్ తరహా పద్ధతులను తప్పించాలని దిశానిర్దేశం చేశారు. ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుంటే జీవిత కాలం చెల్లుబాటు కావాలని సూచించారు. మే నెలాఖరులోగా డీరెగ్యులేషన్ ఫేజ్-2 అమల్లోకి వచ్చేలా చూడాలని.. ఆ మేరకు ఆర్డినెన్సులు తీసుకురావాలని దిశానిర్దేశం చేశారు. దరఖాస్తు నుంచి అనుమతుల వరకూ మొత్తం ప్రక్రియను ఆన్‌లైన్ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఫేజ్-2 అమలు తర్వాత పరిశ్రమల అనుమతుల ఏర్పాటుకు ఇప్పుడున్న ప్రక్రియలో 40 శాతం మేర సమయం తగ్గాలని సూచించారు. పరిశ్రమలకు అనుమతులు, నిబంధనలను సడలించే విషయంలో తమ ప్రతిపాదనలకంటే ఏపీ చాలా ముందుందని కేంద్ర స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ తెలిపారు. ప్రజలకు సేవలు అందించడం కోసం స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానాన్ని అవలంబిస్తున్నట్లు సీఎం స్పష్టం చేశారు.

## శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా రైలు



(మొదటిపేజీ తరువాయి)
శ్రీకాకుళం రైల్వేస్టేషన్ అభివృద్ధి చేశామని రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరిందంటూ ఆయన ఆనందం వ్యక్తం చేశారు. 75 ఏళ్ల జిల్లా చరిత్రలో తొలిసారిగా శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా రెగ్యులర్ రైలు సర్వీస్ ప్రారంభమైందని తెలిపారు. త్వరలో మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు పూర్తవుతుందని తెలిపారు. ఇక హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు శ్రీకాకుళం రోడ్ నుంచి ప్రతి సోమవారం, తిరుపతి నుంచి ప్రతి ఆదివారం అందుబాటులో ఉంటుంది. గతంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు చొరవ తీసుకుని శ్రీకాకుళం నుంచి తిరుపతికి రైలు నడపాలని రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ని కోరారు. వెంటనే స్పందించిన రైల్వేమంత్రి ఈ ప్రతిపాదనలపై అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో రెగ్యులర్ రైలును మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈక్రమంలో తాజాగా శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్ నుంచి తిరుపతికి రైలు నంబర్ 17439/40 హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభమైంది. ఈ హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ ప్రతి ఆదివారం సాయంత్రం తిరుపతి నుంచి బయల్దేరుతుంది.. అలాగే ప్రతి సోమవారం శ్రీకాకుళం రోడ్డు నుంచి బయల్దేరుతుంది.

## డేటా వినియోగంపై బాబు ప్రత్యేక దృష్టి




(మొదటిపేజీ తరువాయి)
అభిప్రాయపడ్డారు. వివిధ సంస్థల ప్రతినిధులతో పాటు డిజిటల్ కార్పొరేషన్, ట్రికోర్, వాసర్ ల్యాబ్స్ ప్రతినిధులు కూడా సమావేశంలో హాజరయ్యారు. అన్న క్యాంటీన్ ట్రస్ట్, గ్రామ-వార్డు సచివాలయాల అధికారులు కూడా పాల్గొన్నారు. డేటా అనలిటిక్స్ ఆధారంగా నిర్ణయాలు తీసుకునే దిశగా చర్యలు చేపట్టాలని సీఎం అధికారులకు సూచించారు. అలాగే సంబంధిత అన్ని శాఖలు పరస్పరం సమన్వయంతో పని చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## తండ్రి శవం ఉండగానే.. సీఎం కుర్చీ కోసం జగన్ సంతకాలు సేకరించారు




(మొదటిపేజీ తరువాయి)
పరిమితం చేసి ఆ పార్టీ అడ్రస్ గల్లంతు చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం అమరావతిని రాష్ట్రానికి ఒక 'అక్షయపాత్ర'లా తీర్చిదిద్దుతుంటే... జగన్, ఆయన అనుచరులు మాత్రం దానిని అవినీతికి 'కామధేనువు'గా చిత్రీకరిస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.

ప్రజలు ఇచ్చిన తీర్పుతో తగిలిన దెబ్బ ఇంకా పచ్చిగానే ఉందని, ఇప్పటికైనా అబద్ధాలు ప్రచారం చేయడం ఆపకపోతే భవిష్యత్తులో మరింత దారుణమైన పరిస్థితి ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. జగన్ తన దిగజారుడు రాజకీయాలతో ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని, కానీ ఏపీ ప్రజలు ఆయన మాటలను నమ్మే స్థితిలో లేరని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. అమరావతి అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదని ఆయన ఈ సందర్భంగా ధ్వజమెత్తారు.

## ఇకపై నిధి పోర్టల్ ద్వారా పెన్షన్ల పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)
ఎటువంటి పేపర్ అప్లికేషన్లను స్వీకరించబోమని ప్రభుత్వం చెప్పింది. ఆ తేదీ తర్వాత వచ్చే పెన్షన్ దరఖాస్తులన్నీ తప్పనిసరిగా నిధి పోర్టల్ ద్వారానే ఆన్‌లైన్‌లో సమర్పించాల్సి ఉంటుంది. వివిధ శాఖల్లో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఫిజికల్ దరఖాస్తులన్నింటినీ ఏప్రిల్ 30లోపు సంబంధిత కార్యాలయాలకు సమర్పించాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. పెన్షన్ ప్రాసెసింగ్‌లో వేగం పెంచడమే లక్ష్యంగా తెచ్చిన ఈ డిజిటల్ విధానం వల్ల పలు ప్రయోజనాలు ఉన్నాయి.్ ÷ల్ ఏ స్టేజ్‌లో ఉందో అభ్యర్థులు ఆన్‌లైన్‌లోనే తెలుసుకోవచ్చు. కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, డిజిటల్ పద్ధతిలో వేగంగా ఆమోదం పొందే అవకాశం ఉంటుంది. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా




లబ్దిదారులకు సేవలు అందుతాయి. ఈ కొత్త విధానంపై అన్ని ప్రభుత్వ శాఖల అధిపతులకు, జిల్లా అధికారులకు ప్రభుత్వం కీలక సూచనలు చేసింది. ఉద్యోగులు పదవీ విరమణ పొందే ముందే వారి పెన్షన్ పేపర్లను నిధి పోర్టల్‌లో అప్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వేలాది మంది రిటైర్డ్ ఉద్యోగులకు, పెన్షనర్లకు మేలు చేకూరనుంది. పెన్షన్ మంజూరులో ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులను తొలగించి, సిస్టమ్‌ను మరింత బలోపేతం చేయడమే ఈ ఉత్తర్వుల ప్రధాన ఉద్దేశం.

## మత మార్పిడి జరిగితే 5 ఏళ్లు జైలు శిక్ష

(మొదటిపేజీ తరువాయి)
పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు లోని పెదపేటలో శిథిలావస్థకు చేరిన రామాలయంలో శ్రీరామనవమి పూజలు నిర్వహించేందుకు వెళ్లిన రఘురామకృష్ణరాజుతో పాటు జనసేన నాయకులపైనా కత్తులు, మేకులతో ఆందోళనకారులు దాడి చేశారు. దళితుల ముసుగులో క్రైస్తవులు తమపై దాడికి దిగారని రఘురామ ఆరోపించారు. అన్య మతస్థులు అనుమతిస్తేనే గానీ శ్రీరాముడి దేవాలయానికి వెళ్లి దండ వేయలేని దుస్థితిలో ఉన్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి 29వ తేదీన



రఘురామకృష్ణరాజు తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'ఆకివీడు పెదపేటలోని పురాతన రామాలయ పునర్నిర్మాణాన్ని ప్రముఖ హిందూ సంస్థల ఆధ్వర్యంలో.. ప్రముఖ స్థపతి డా. ఈమని శివనాగిరెడ్డి నేతృత్వంలో శిల్పకళ, వాస్తు, ఆగమ శాస్త్రం ప్రకారం.. పూర్తిగా కృష్ణ శిలతో అద్భుతంగా కనీసం 8 శతాబ్దాల పాటు చెక్కు చెదరని విధంగా త్వరలో నిర్మాణం చేపడతాము' అని రాసుకొచ్చారు. అయితే ఇలాంటి ఘటనలు సరికాదన్నారు. ఎవ్వరైనా దళితులుగా ఉంటూ మతం మారితే హక్కులు కోల్పోతారని అన్నారు.

## అమరావతి బిల్లుకు రాజముద్ర..

**రాష్ట్రపతి ముర్ముకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి లోకేశ్, ఎంపీలు**

**ఇటీవల పార్లమెంటు ఉభయ సభల్లో అమరావతి చట్టబద్ధత బిల్లుకు ఆమోదం**

**రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ**

**రైతుల త్యాగాలను, సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని రాష్ట్రపతి ప్రశంసించారని లోకేశ్ వెల్లడి**

**అమరావతి ప్రస్థానంపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను రాష్ట్రపతికి అందజేత**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):** ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజముద్ర వేయడం చరిత్రాత్మకమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షను నెరవేర్చిన రాష్ట్రపతికి కృతజ్ఞతలు తెలిపేందుకు, మంత్రి లోకేశ్ నేతృత్వంలోని ఎన్డీఏ ఎంపీల బృందం సోమవారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ చారిత్రక నిర్ణయంతో "మా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్-మా రాజధాని అమరావతి" అని ప్రతి ఆంధ్రుడు గర్వంగా చెప్పుకునేలా చేశారని వారు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ తీవ్రంగా నష్టపోయిందని రాష్ట్రపతికి వివరించారు. ఐదు కోట్ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూపుదిద్దుకున్న అమరావతికి చట్టబద్ధత కల్పించడంపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. అమరావతికి శంకుస్థాపన చేసింది ప్రధాని నరేంద్ర మోదీయేనని, 2024లో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయన నాయకత్వంలోనే పనులు తిరిగి ప్రారంభమయ్యాయని గుర్తుచేశారు. అనంతరం, అమరావతి చరిత్ర, సంస్కృతి, రైతుల ఉద్యమం, మాస్టర్ ప్లాన్, పర్యావరణ హిత నిర్మాణాల విశేషాలతో కూడిన పుస్తకాన్ని రాష్ట్రపతికి అందజేశారు.

### రైతుల త్యాగఫలం అమరావతి

రాజధాని నిర్మాణం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుతో రైతులు కేవలం 58 రోజుల్లో 34 వేల ఎకరాల భూములను స్వచ్ఛందంగా త్యాగం చేశారని లోకేష్ రాష్ట్రపతికి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో వారిపై దాడులు జరిగినా, అక్రమ కేసులు బనాయించినా వెనకడుగు వేయకుండా శాంతియుతంగా ఉద్యమం కొనసాగించారని వివరించారు.

### పోరాడితేనే చిరస్థాయిగా నిలుస్తుంది: రాష్ట్రపతి

మంత్రి లోకేశ్, ఎంపీల బృందం చెప్పిన విషయాలను సావధానంగా విన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, అమరావతి చట్టం తన హయాంలో రావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంపై ప్రేమతో రైతులు తమ భూములను త్యాగం చేయడాన్ని ఆమె ప్రశంసించారు. "పోరాడి సాధించుకున్నది చిరస్థాయిగా గుర్తుండిపోతుంది" అని ఆమె వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని, ఆయన దూరదృష్టితో రాష్ట్రాన్ని, రాజధానిని అద్భుతంగా అభివృద్ధి చేస్తారన్న విశ్వాసం తనకుందని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పయనించాలని, రాజధాని నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు.

## ఓటు కోసం బయోమెట్రిక్ విధానం..

**కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు**

**ఐరిస్ బయోమెట్రిక్, ఫింగర్ ప్రింట్ విధానాలను ప్రవేశపెట్టాలని పిటిషన్**

**ఈ అభ్యర్థనపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకారం**

**ప్రస్తుత ఎన్నికలకు అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోలేమని స్పష్టీకరణ**

**రానున్న కాలంలో జరిగే ఎన్నికల కోసం పరిశీలించాల్సి ఉందన్న సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్13 (ప్రజా ప్రతిభ):** భారతదేశ ఓటింగ్ ప్రక్రియలో ఐరిస్ బయోమెట్రిక్, ఫింగర్ ప్రింట్ విధానాలను ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను విచారించడానికి సుప్రీంకోర్టు అంగీకరించింది. పోలింగ్ కేంద్రాల్లో బయోమెట్రిక్ అమలు చేసేలా కేంద్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఈ అభ్యర్థనపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు సోమవారం అంగీకరించింది. ఇప్పటికే కేరళ, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఎన్నికలు పూర్తయ్యాయి. తమిళనాడులో ఏప్రిల్ 23న... పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, ఏప్రిల్ 29న రెండు విడతల్లో ఓటింగ్ జరగనుంది. ఈ క్రమంలో ప్రస్తుత ఎన్నికలకు ఈ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోలేమని స్పష్టం చేసింది. రానున్న కాలంలో జరగబోయే అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికలకు బయోమెట్రిక్ విధానం అమలు చేయడాన్ని పరిశీలించాల్సి ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ అంశంపై స్పందించాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

## 'మీ స్వరం శాశ్వతం'..

(మొదటిపేజీ తరువాయి)
సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్ తన కళ ద్వారా ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు. ఒడిశాలోని పూరీ సముద్ర తీరంలో ఆశా జీ సైకత శిల్పాన్ని రూపొందించి, ఆమె స్మృతికి నివాళులర్పించారు.

ఈ ఇసుక శిల్పంలో ఆశా భోంస్లే చిరునవ్వు చిందిస్తున్న ముఖాన్ని సుదర్శన్ అద్భుతంగా తీర్చిదిద్దారు. ఆమె సుదీర్ఘ సంగీత ప్రస్థానానికి గుర్తుగా శిల్పం పక్కన ఒక పాతకాలపు గ్రామఫోన్ రికార్డును కూడా ఇసుకతో రూపొందించారు. 'శ్రద్ధాంజలి – మీ స్వరం మా హృదయాల్లో ఎప్పటికీ నిలిచి ఉంటుంది' అనే సందేశాన్ని శిల్పంపై రాసి తన భావోద్వేగాన్ని పంచుకున్నారు.

సుదర్శన్ పట్నాయక్ ఈ శిల్పానికి సంబంధించిన ఫోటోలను తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేయగా, అవి కొద్ది సమయంలోనే వైరల్ అయ్యాయి. 'ఒక దిగ్గజానికి సరైన నివాళి' అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. పూరీ తీరానికి వస్తున్న పర్యాటకులు సైతం ఈ సైకత శిల్పాన్ని చూసి ఆశా భోంస్లేకు నివాళులర్పిస్తున్నారు.


## పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు

(మొదటిపేజీ తరువాయి)
ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా సెంట్రల్ కమాండ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో పాటు ఇరాన్‌పై పరిమిత స్థాయిలో సైనిక దాడులను పునరుద్ధరించేలా అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ సలహాదారులు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే, ఈ దాడులకు ట్రంప్ అంగీకరిస్తారా? లేదా అనేదానిపై ఇంకా స్పష్టత లేదు. ఇరాన్ (ఎసజీని)ను నలువైపులా నిర్బంధించి, హర్మూజ్ జలసంధిపై నియంత్రణ తెచ్చుకోవాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. మిత్ర దేశాలతో కలిసి ఈ మార్గంలో ప్రయాణించే నౌకలకు భద్రత కల్పించే అంశంపై అమెరికా అధ్యక్షుడు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అటు, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ కూడా ఇరాన్‌పై దాడులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఐడీఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జమీర్ తన సైన్యాన్ని ఆదేశించినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇరాన్‌పై దాడుల పునరుద్ధరణ విషయంలో ట్రంప్ నిర్ణయం కోసం ఇజ్రాయెల్ ఎదురుచూస్తున్నట్లు ఆ కథనాలు తెలిపాయి. అయితే, ఈలోగా టెహ్రాన్ తమపై దాడి చేస్తే మాత్రం ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఐడీఎఫ్ హెచ్చరిస్తోంది. ఇదిలా ఉండగా.. యూఎస్-ఇరాన్ చర్చలు విఫలం కావడంతో పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు చెలరేగాయి. ఇరాన్ పోర్టుల నుంచి నౌకలు హోర్ముజ్ మీదుగా రాకపోకలు సాగించకుండా నేటి సాయంత్రం 7.30 (భారత కాలమానం ప్రకారం) నిర్బంధం విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీంతో పాటు ఇరాన్‌పై యూఎస్, ఇజ్రాయెల్‌లు మళ్లీ దాడులు చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అణు కార్యక్రమాన్ని వదులుకునేలా ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఇజ్రాయెల్ దాడులను ప్లాన్ చేస్తున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆర్మీ సిద్ధంగా ఉండాలని ఇప్పటికే ఇజ్రాయెల్ రక్షణ దళం చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ జమీర్ ఆదేశించారు. మరోవైపు, ఇరాన్‌పై పరిమిత స్థాయిలో దాడులు చేసేందుకు ట్రంప్, ఆయన సలహాదారులు యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇరాన్‌ను అన్ని వైపుల నుంచి దిగ్బంధించి చర్చల్లో ప్రతిష్టంభనను తొలగించాలనేది యూఎస్ ప్రభుత్వం ఉద్దేశమని కథనాలు వెలువడ్డాయి. ఈ దిశగా నాటో దేశాలను కూడా రంగంలోకి దింపేందుకు అమెరికా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే హోర్ముజ్ మీదుగా నౌకల రాకపోకలను ఇరాన్ నిలిపివేసిన విషయం తెలిసిందే. హోర్ముజ్ జలాల్లోకి యూఎస్ యుద్ధ నౌకలు వస్తే దాడులు తప్పవని హెచ్చరించింది. చర్చలు విఫలం కావడానికి అమెరికానే కారణమని తేల్చి చెప్పింది. యూఎస్ పెట్టిన అసమంజసమైన డిమాండ్స్ కారణంగానే చర్చల్లో పీటముడి పడిందని పేర్కొంది. అణు కార్యక్రమం వదులుకునే దిశగా ఇరాన్ నుంచి స్పష్టమైన హామీలు రాలేదని యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు.

## మరోమారు ఎదురు కాల్పులు

(మొదటిపేజీ తరువాయి)
స్వాధీనం చేసుకున్నట్లు భద్రతా దళాలు వెల్లడించాయి. ఆ ప్రాంతంలో మరికొందరు మావోయిస్టులు దాగి ఉన్నారనే అనుమానంతో విస్తృతంగా గాలింపు కొనసాగుతోంది. గత నెలలో కూడా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు హతమైన సంగతి తెలిసిందే. ఎన్‌కౌంటర్ సమయంలో సుమారు పదిమంది మావోయిస్టులు అక్కడి నుంచి అడవుల్లోకి పారిపోయినట్లు సమాచారం. వారు దట్టమైన అటవీ ప్రాంతాన్ని ఉపయోగించి తప్పించుకున్నారని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. వారిని గుర్తించి పట్టుకోవడానికి ప్రత్యేక బలగాలు రంగంలోకి దిగాయి. ఎన్‌కౌంటర్ అనంతరం ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టి కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. భద్రతా బలగాలు అడవిలో గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. మరి కొంతమంది మావోయిస్టులు అటవీలో దాగి ఉండవచ్చనే అనుమానంతో ఆపరేషన్‌ను భద్రతా బలగాలు కొనసాగిస్తున్నాయి. మావోయిస్టుల కదలికలపై గత కొంతకాలంగా భద్రతా బలగాలు నిఘా పెంచాయి. వారికి వచ్చిన సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్‌ని చేపట్టినట్లు తెలుస్తోంది. దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో ఈ ఆపరేషన్ జాగ్రత్తగా కొనసాగుతోంది. ఈ ప్రాంతం గతంలో కూడా మావోయిస్టు కార్యకలా పాలకు కేంద్రంగా ఉంది. తరచూ భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరుగుతు న్నాయి. మావోయిస్టులు ఉద్యమం ప్రభావం ఈ ప్రాంతాల్లో ఇంకా కొనసాగుతోండటంతో భద్రతా సవాళ్లు నెలకొన్నాయి. ఎన్‌కౌంటర్ నేపథ్యంలో సమీప గ్రామాల్లో భద్రతను పోలీసులు కట్టుదిట్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అటవీ ప్రాంతానికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులకు హెచ్చరికలు జారీ చేశారు. మిగిలిన మరికొంతమంది మావోయిస్టులను పట్టుకోవడానికి డ్రోన్ సర్వైలెన్స్, ప్రత్యేక కూంబింగ్ బలగాలు ఉపయోగిస్తున్నట్లు సమాచారం. ఈ ఆపరేషన్ మరికొన్ని గంటలు లేదా రోజులు కొనసాగవచ్చని భద్రతా వర్గాలు చెబుతున్నాయి. మాచపల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక మహిళా మావోయిస్టు మృతి చెందడం, పలువురు తప్పించుకోవడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్న కూంబింగ్ ఆపరేషన్‌లో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం



(మొదటిపేజీ తరువాయి)
జ్ఞానంజయ్ సింగ్ వివరాల ప్రకారం, ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి గురైన ట్రక్కును రహదారి నుంచి తొలగించి, ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. మృతుల కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని విషాదంలో మునిగిపోయారు. బస్సులో ప్రయాణిస్తున్న 12 మందిని గుర్తించగా, ఒక వ్యక్తి ఆచూకీ ఇంకా తెలియరాలేదని అధికారులు తెలిపారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

# క్లియర్ వ్యూ లాసిక్ నేత్ర చికిత్సా కేంద్రం ప్రారంభం

- ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్లియర్ వ్యూ లాసిక్ సెంటర్
- నంద్యాల వైద్య కేంద్రంగా రూపొందింది: మంత్రి ఫరూక్.





నంద్యాల, ఏప్రిల్ 13, (ప్రజా ప్రతిభ )

పద్మావతి నగర్ మెయిన్ రోడ్డు లో ఉన్న మాతృత్వ ఫెర్టిలిటీ సెంటర్ పై అంతస్తులో ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ విజయ భాస్కర రెడ్డి ఏర్పాటు చేసిన క్లియర్ వ్యూ లాసిక్ సెంటర్ ను సోమవారం రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు. కేంద్రంలోని వివిధ విభాగాలను ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, రోటరీ మాజీ గవర్నర్ కల్లూరు రామలింగారెడ్డి, ఐఎంఏ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయభాస్కర రెడ్డి మాట్లాడుతూ కంటి అద్దాల అవసరం లేకుండా కంటిలో చేసే చికిత్స కోసం అత్యాధునిక లేజర్ లాసిక్ సెంటర్ ను నంద్యాలలో ఏర్పాటు చేశామని, నంద్యాలలో ఉన్న నేత్ర వైద్యులు అందరూ ఈ కేంద్రంలో కంటి అద్దాలు అవసరంలేని చికిత్సలు చేసుకోవచ్చని అన్నారు. రాయలసీమలో ఇది అత్యాధునిక రెండవ కేంద్రమని,రాష్ట్రం ఈ స్థాయి కేంద్రాలు నాలుగు మాత్రమే ఉన్నాయి అని తెలిపారు. ఈ అవకాశాన్ని నంద్యాల, కర్నూలు జిల్లాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాలలో కంటి అద్దాలు అవసరం లేని చికిత్స కోసం కోట్లాది రూపాయల విలువ చేసే పరికరాలతో అత్యాధునిక కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ రంగంలో ఇటు ప్రైవేటు రంగంలో వైద్య కళాశాల ఆసుపత్రులు ప్రైవేటు ఆసుపత్రులలో నిష్ణాతులైన వివిధ రకాల స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్యులు ప్రజలకు సేవలు అందిస్తున్నారని, నంద్యాల వైద్య కేంద్రంగా మారిందని అన్నారు. నంద్యాల వైద్యులు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్రంలో ఆదర్శప్రాయంగా నిలిచారని అభినందించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాలలో డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి కంటి అద్దాలు లేని చికిత్స కోసం కేంద్రం ప్రారంభించడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. నంద్యాల ప్రజలు ఇప్పుడు అన్ని చికిత్సలు నంద్యాలలోనే అందుకుంటున్నారని, కర్నూలు, హైదరాబాదు లకు పోవడం బాగా తగ్గిపోయిందని అన్నారు. నంద్యాల వైద్యులు వ్యక్తిగతంగా, ఐఎంఏ ద్వారా వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు సుదీర్ఘ కాలంగా నిర్వహిస్తూ వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ తో పాటు, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ,రోటరీ మాజీ గవర్నర్ లు కల్లూరు రామలింగారెడ్డి, చిన్నపరెడ్డి, ఐఎంఏ నాయకులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్, ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ,డాక్టర్ లక్ష్మయ్య, డాక్టర్ సునీత, డాక్టర్ శైలజ, డాక్టర్ హరిత, డాక్టర్ అరిఫా భాను,అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు పాల్గొన్నారు.

### వడ్డే ఓబన్న విగ్రహం

## ఏర్పాటుకు స్థలం ఇవ్వండి

- మంత్రి ఫరూక్ కు కలెక్టర్‌కి వినతి



నంద్యాల, ఏప్రిల్ 13,(ప్రజా ప్రతిభ )

నంద్యాల జిల్లా లో ఒడ్డె ఓబన్న విగ్రహ ఏర్పాటు కు వినతి పత్రం అందచేసిన పిసి వెంకటసుబ్బయ్య హరిపోతుల మంజుల సుబ్బరాయుడు వడ్డ జనార్ధన్ వడ్డే గోపాలు ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి నంద్యాల జిల్లా చల్లా వెంకటేష్ బాల నరసింహుడు తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర సమరయోధులు రేనాటి వీరుడైన వడ్డే ఓబన్న విగ్రహాన్ని నంద్యాల జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏదో ఒక ప్రధాన సర్కిల్లో ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి స్థలపరమైన అనుమతి ఇవ్వాలని కోరారు జనవరి 11వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వడ్డే ఓబన్న జయంతిని గుర్తించిందన ఆ దిశగా ప్రభుత్వం విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలన్నారు ప్రభుత్వం పరంగా స్థలం కేటాయిస్తే విగ్రహంకు నిర్మాణరంగమంతా వడ్డెర సంగం తరపున నిర్వహించుకుంటామని తెలపడం అయింది వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు అయ్యేంతవరకు పోరాడుతూనే ఉంటామని కమిటీ సభ్యులు పీసీ వెంకటసుబ్బయ్య హరిపోతుల మంజుల సుబ్బరాయుడు వడ్డ జనార్ధన్ వడ్డే గోపాలు ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి నంద్యాల జిల్లా చల్లా వెంకటేష్ వడ్డే ఓబన్న వారసుడు ఆరవతరం వడ్డే బాల నరసింహుడు తదితరులు పాల్గొని మంత్రి కి కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది.

### అరకులోయలో బిఎస్ఎన్ఎల్

## సేవలు మెరుగుపర్చాలి

- ఎమ్మెల్సీ డా. కుంభా రవిబాబు డిమాండ్
- ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వద్ద కొత్త సెల్ టవర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి



అరకులోయ, ఏప్రిల్ 13 ( ప్రజా ప్రతిభ ):

అరకువ్యాలీ, డుంబ్రిగుడ మండలంలో మొబైల్ మరియు ఇంటర్నెట్ కనెక్టివిటీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు తెలిపారు. ఈ నేపథ్యంలో, భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ( బిఎస్ఎన్ఎల్ ) అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అరకువ్యాలీ మండలంలోని రవ్వలగుడ పరిధిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు పక్కనే పానిరంగిని సమీపంలో ఇటీవల మహిళల కోసం న్యూ మోడల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ (హాస్టల్ సదుపాయంతో) ప్రారంభించబడినట్లు ఆయన పేర్కొన్నారు. గిరిజన మరియు మారుమూల ప్రాంతాల విద్యార్థినులకు ఉన్నత విద్య అందించడంలో ఈ కళాశాల కీలక పాత్ర పోషిస్తున్నదని చెప్పారు. అయితే, ఆ ప్రాంతంలో నెట్‌వర్క్ మరియు ఇంటర్నెట్ సదుపాయం చాలా దుర్భలంగా ఉండటంతో ఆన్‌లైన్ విద్య, ఇ-లెర్నింగ్ కార్యక్రమాలు మరియు పరిపాలనా వ్యవహారాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా డుంబ్రిగుడ మండలంలోని కమలబంధ, కరకవలస, కొట్రగొంది, చమండపాడు, కిరిడివలస, మొర్రిగుడ, నువ్వగుడ, గొందివలస, టెక్కిలిబిడ్డ తదితర గ్రామాల్లో బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు ఉన్నప్పటికీ, వాటి ద్వారా బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందుబాటులో లేవని తెలిపారు. దీనివల్ల స్థానిక ప్రజలు డిజిటల్ సేవలు, ఆన్‌లైన్ లావాదేవీలు, విద్య మరియు ఆరోగ్య సేవల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా, డుంబ్రిగుడ మండలంలోని ప్రస్తుత బిఎస్ఎన్ఎల్ టవర్లలో ఇంటర్నెట్ సేవలను ప్రారంభించడం మరియు రవ్వలగుడ, పానిరంగిని సమీపంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు న్యూ మోడల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ వద్ద కొత్త సెల్ టవర్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బిఎస్ఎన్ఎల్ అధికారులు సత్వర చర్యలు తీసుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

### అరకులోయ నూతన ఎస్సైగా

## టీ మల్లేశ్వరరావు పదవి బాధ్యతలు స్వీకరణ

అరకులోయ, ఏప్రిల్ 13,( ప్రజా ప్రతిభ):

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా టి మల్లేశ్వరరావు సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఎస్ఐల బదిలీలో భాగంగా అరకులోయ ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ మండలంలో గల పలు సమస్యలపై అవగాహన చేసుకుంటూ స్టేషన్లో వచ్చిన ఫిర్యాదులపై ఇరు వర్గాలను సమన్వయం చేసి సమస్య పరిష్కారానికి అల్లూరి జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు మరియు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ సూచనలతో ముందుకు వెళ్తూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగుతానని అందుకు మండల ప్రజలు సహాయ సహకారాలు అందించాలని ఎస్సై మల్లేశ్వరరావు ప్రజలను కోరారు.



# అధ్వాన రహదారితో అవస్థలు

- నిధులు పట్ల అయోమయంలో గ్రామస్తులు
- నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి
- ధనుకోట గ్రామస్తుల ఆవేదన









అనంతగిరి,న్యూస్

: అరకు లోయ, ఏప్రిల్ 13 ( ప్రజా ప్రతిభ ):

రహదారులు అభివృద్ధికి పట్టుగొమ్మలు అంటారు.! అలాంటి రోడ్లు పూర్తిగా పాడైపోయాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆయువుపట్టులాంటి రహదారులు అధ్వానంగా మారాయి. ఎక్కడ చూసినా.. అడుగేస్తే.... జారుడే అనేంతలా పరిస్థితి ఉంది. అసలక్కడ రోడ్డు ఉందా అనిపించే దారులు లెక్కలేనన్ని..! రోడ్ల నిర్మాణం, మరమ్మతులపై పాలకులు ఇచ్చిన హామీలన్నీ గాలిలో కలిశాయి. అనంతగిరి మండలం లోని పెద్ద బిడ్డ పంచాయతీ దమ్ముకు నుంచి గుమ్మ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ధనుకోట గ్రామానికి కనీస ఫార్మేషన్ రోడ్డు కూడా లేకపోవడం గమనర్హం. ఇదివరకే పెద్ద బిడ్డ రోడ్డుకి ఆనుకొని రెండు కిలోమీటర్లు విస్తీర్ణం కలిగిన ధనుకోట రోడ్డు నిధులు మంజూరై కొంత పనులు నిర్వహించినట్టు గ్రామస్తులు తెలుపుతున్నారు. తరువాత నిధులు పాయె... గుత్తిదారుడు పోయె మధ్యలో ఏం జరిగిందో రోడ్డు ఎందుకు ఆగిందో తెలియక గ్రామస్తులు జుత్తు పీక్కుంటున్నారు. ఎంతమంది అధికారులకు రాజకీయ నాయకులకు సంప్రదించిన చిక్కుముడి వీడటం లేదు. నిత్యవసర సరుకుల కోసం రేషన్ సరుకుల కోసం కంకర్లు గోతులు దారిన ప్రయాణం సాగించవలసి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు తమ సమస్య పట్ల స్పందించి రోడ్డుకు నిధులు మంజూరు చేసి శాశ్వత రహదారి సమస్య పరిష్కారం చేస్తారని గ్రామస్తులు కోరుతున్నారు.

**అత్యంత ప్రమాదకరంగా రహదారి.**

సోమేల స్వామి. ఆదివాసి పరిరక్షణ సమితి నాయకుడు.

ఎటు చూసినా అడుగుకో గుంత పడి... రాళ్లు తేలి... అత్యంత ప్రమాదకరంగా మారిన ఆ దారుల్లో కొంతదూరం వెళ్తేనే ఒళ్లు హూనమవుతోంది. ఏ కాస్త ఆదమరిచినా గోతుల్లో పడి కాళ్లు, చేతులు విరుగుతున్నాయి. ఇక గర్భిణులు ఆసుపత్రులకు వెళ్లాలంటే ఏ క్షణం ఏమవుతుందోనని భయపడాల్సిందే. నరకానికి నకళ్లులా మారిన రహదారికి ప్రభుత్వం తక్షణమే మోక్షం కలిగించాలి.

**రేషన్ సరుకుల కోసం వెళ్లాలంటే భయం.**

సోమేల రామన్న. రైతు

నిత్యవసర రేషన్ సరుకుల కోసం పెద్ద బిడ్డ గ్రామానికి వెళ్లాలి. సరుకులు మోసుకొని వచ్చేటప్పుడు అద్వాన రహదారితో నానా తిప్పలు పడుతున్నాం. కాలుజారితే ఆసుపత్రి పాలవుతున్నాం. అధికారులు పాలకులు రాకపోకలు సాగిస్తున్నారు కానీ రోడ్డు పరిస్థితి అసలు పట్టించుకోవడం లేదు.

**అధికారులకు వినతి పత్రాలు ఇచ్చాం.**

పట్టం కృష్ణ
మాజీ వార్డు మెంబర్.

ధనుకుట గ్రామా రహదారికి సంబంధించి పలుమార్లు అధికారులకు వినతి పత్రాల ద్వారా తెలియపరచడం జరిగింది. అల్లూరు జిల్లా కేంద్రంలో కలెక్టర్ ప్రజావాణికి ఫిర్యాదు చేసాం. ఇటువంటి స్పందన లేదు. ఇంజనీరింగ్ అధికారులు స్పందించి వెంటనే రహదారి నిధులు మంజూరు చేయాలి. లేనిపక్షంలో మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపడతాం.

## బెతేల్ జియోన్ లూథరన్ చర్చి మహిళల ఆదివారం వేడుకలు

## పారిష్ పాస్టర్ రెవ. కె. విజయ్ భాస్కర్

- మహిళా సమాజ కమిటీ
- ప్రెసిడెంట్ నవ్య ప్రియ విజయ్

విశాఖ బ్యూరో సత్య , ఏప్రిల్-13 ( ప్రజా ప్రతిభ ):

విశాఖపట్నంలోని శుభాష్ నగర్, ఊర్వశి జంక్షన్ సమీపంలోని బి జెడ్ ఎల్ బెతేల్ జియోన్ లూథరన్ చర్చి లో వుమెన్ సండే వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పారిష్ పాస్టర్ కె.విజయ్ భాస్కర్ ఆధ్యక్షత వహించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మహిళల ఆధ్యాత్మిక అభివృద్ధి, కుటుంబంలో వారి పాత్ర, సమాజంలో వారి ప్రాధాన్యతపై సందేశం అందించారు. వుమెన్ సమాజ్ కమిటీ అధ్యక్షురాలు. నవ్య ప్రియ విజయ్ ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక ప్రార్థనలు, భక్తిగీతాలు, సాక్ష్యాలు పంచుకుంటూ కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు.చర్చి పాస్టర్లు, ట్రెజరర్, పీసీసీ సభ్యులు, వుమెన్ ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు మరియు విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం లో మహిళా సమాజ కమిటీ ప్రెసిడెంట్: నవ్య ప్రియ విజయ్మహిళా సమాజ్ కమిటీ: జి. విజయ వైస్ ప్రెసిడెంట్, ఎస్ ఉష ట్రెజరర్, ఎం కృప సెక్రెటరీ, ఎన్ అచ్యుత,స్పీకర్ ఆర్ఇవి పుష్ప రాణి ఏఈఎల్సి, జాయింట్ సెక్రెటరీ, మరియు చర్చ్ ట్రెజరర్ జి సందీప్, చర్చ్ పిసిసి సభ్యులు ఎస్ డేవిడ్, బి బ్రహ్మానందం, కే రాజేష్, ఎం నెల్సన్ పాల్,మరియు సిస్టర్ చిరంజీవి, సుధారాణి, విమల కృప, జోస్ఫిన్, నవ్య ప్రియ, రత్నకుమారి, అరుణకుమారి, జ్యోతి, ఒలివియ, శాంత కుమారి, అచ్యుత, ప్రజ్ఞ ఉషాంజలి స్వప్న. తదితర సభ్యులు పాల్గొన్నారు అనంతరం పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



# ఘనంగా నారి శక్తి వందన్ అధినియం 2023 (స్త్రీ శక్తి ) అవగాహన

**- ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు**





**అరకు లోయ, ఏప్రిల్ 13 ( ప్రజా ప్రతిభ):**

అరకులోయ స్థానిక ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో కమీషనర్ హయ్యర్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు అరకులోయ మహిళా డిగ్రీ కళాశాలలో నారీ శక్తి వందన్ అధినియం 2023 అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథి అయిన ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు 2023 భారత రాజకీయాల్లో మహిళల ప్రస్తుత ప్రాతినిధ్య పరిస్థితిని మరియు కొత్తగా వచ్చిన 33% రిజర్వేషన్ చట్టం యొక్క ఉద్దేశాలను వివరించారు లోక్ సభ మరియు రాష్ట్ర అసెంబ్లీలో మహిళలు మూడో వంతు సీట్లు చట్టబద్ధంగా కేటాయించబడతాయి. ఈ చట్టంలో కొత్త జనాభా గణన మరియు నియోజకవర్గాల పునర్విభజన తర్వాత మాత్రమే ఇది అమల్లోకి వస్తుందని తెలియజేశారు. 15 ఏళ్ల కాలపరిమితి ఉంటుంది అవసరమైతే పార్లమెంట్లో పొడిగించవచ్చు మహిళలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ధ్యేయంతో మహిళల యొక్క గౌరవం హక్కులు సమానత్వాన్ని ఎప్పుడు కాపాడుతూ సమాజంలో లింగ వివక్ష ను నిర్మూలించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్త్రీ శక్తి ప్రతిజ్ఞను చేయించారు విక్షిత్ భారత్ 2047 మరియు స్వర్ణాంధ్ర 20047 లక్ష్యాల సాధనలో మహిళల యొక్క పాత్రను గుర్తించి వారి శక్తిని సమాజాభివృద్ధికి వినియోగించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కళాశాల అధ్యాపకుల ద్వారా విద్యార్థులకు ఎస్సే రైటింగ్ ,డిబేట్ ,ఇంట్రాక్టివ్ ప్రశ్న జవాబుల సెషన్ కళాశాల అధ్యాపకుల ద్వారా అవగాహన కార్యక్రమాలు అలాగే విజేతలకు ప్రశంసా పత్రాలు బహుమతి ప్రధానం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ప్రతినిధులు డాక్టర్ స్వర్ణలత ,అన్నపూర్ణ సంధ్య ,రోజా రాణి ,లాలి కుమారి విద్యారాణి,శ్రావణి ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బాలరాజు డాక్టర్ మురళి ,ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ తరలించాలి.... ప్రజల ఆరోగ్యం కాపాడాలి

**- విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన రాజన్న కాలనీవాసులు**





**శృంగవరపు కోట, ఏప్రిల్ 14. (ప్రజా ప్రతిభ -ఎం. రమణ )**

కొత్తవలస మండలం రాజన్న కాలనీలో నివాసాల మధ్యలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు కారణంగా తీవ్ర కాలుష్యం వ్యాపించి ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడిన నేపథ్యంలో, వెంటనే డంపింగ్ యార్డును తరలించాలని డిమాండ్ చేస్తూ జనసేన నాయకుడు వబ్బిన సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో బాధిత గ్రామస్థులు గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు అధికారికంగా (ప్రజా ఫిర్యాదు వ్యవస్థ) ద్వారా పలు ఫిర్యాదులు నమోదు చేశారు. నమోదు చేసిన గ్రీవెన్స్ నంబర్లు:వి జెడ్ ఎం 202604135887, వి జెడ్ ఎమ్ 202604135425, వి జెడ్ ఎమ్ 202604136232.ఈ ఫిర్యాదులు పంచాయతీ రాజ్, గోపిసెట్టి డివిజన్, వెలమకేశ్వర్ రావు విభాగాలకు పంపబడినట్లు అధికారిక రికార్డులు స్పష్టం చేస్తున్నాయి.గ్రామ ప్రజల ఆవేదనను గమనించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మురళి వెంటనే స్పందించి తక్షణ చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. కొత్తవలస తహసీల్దార్ రామలక్ష్మి డంపింగ్ యార్డును తక్షణమే తరలించేందుకు ప్రత్యామ్నాయ స్థలం గుర్తించాలని సూచించారు. అదేవిధంగా డి.పి.ఓ. నాగార్జున మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారి సరిత సమస్యపై సమగ్ర నివేదిక సమర్పించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అయితే, గ్రామానికి కేవలం 100 మీటర్ల దూరంలో ఉన్న డంపింగ్ యార్డును 300 మీటర్ల దూరంలో ఉందని తప్పుడు సమాచారం అందిస్తూ ఎంపిడిఓ రమణయ్య సమర్పించిన ఎంక్వైరీ రిపోర్ట్ తీవ్రంగా ఖండనీయమని సన్యాసి నాయుడు మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యం, తప్పుడు నివేదికలు ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్న అధికారిపై తక్షణ సస్పెన్షన్ విధించాలని, అలాగే స్వతంత్రంగా నిష్పక్షపాత విచారణ జరిపి నిజాలను వెలికితీయాలని గట్టిగా డిమాండ్ చేశారు.ఈ



నేపథ్యంలో గ్రామస్థులు జనసేన నాయకుడు వబ్బిన సన్యాసి నాయుడు నాయకత్వంలో కలెక్టరేట్ గేటు వద్ద బైఠాయించి:"డంపింగ్ యార్డు వెంటనే తరలించాలి""ప్రజల ఆరోగ్యం కాపాడాలి"అంటూ గట్టిగా నినాదాలు చేశారు.సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మొగ్గ ప్రశాంత్, ఎవర్న రామకృష్ణ, ఈశ్వరరావు, సంతోష్ తదితరులు మరియు సుమారు 50 మంది మహిళలు పాల్గొన్నారు.

# టిడిపి మహిళా కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**గోకవరం ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ న్యూస్)**

గోకవరం మండలం కృష్ణుని పాలెం గ్రామపంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన టిడిపి మహిళా కార్యకర్త అడ్డాల బాపనమ్మను పరామర్శించిన ఎమ్మెల్యే,టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ. సామాన్య కార్యకర్తనైనా ,పెద్ద నాయకుడినైనా ఒకే విధంగా సమయాన్ని కేటాయించి, వారి యోగక్షేమాల కొరకు అహర్నిశలు శ్రమించే నాయకుడు జ్యోతుల నెహ్రూ అని ఇక్కడ సందర్భం చెప్పకనే చెబుతున్నది. సోమవారం నాడు మహిళా కార్యకర్త బాపనమ్మను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే నెహ్రూ పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఇటీవల కాలంలో టిడిపి మహిళా కార్యకర్త అనారోగ్యం కారణంగా రాజమహేంద్రవరం ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నదని స్థానిక నాయకులు కన్నబాబు ద్వారా తెలుసుకొని మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి సూపర్డెంట్ కి ఫోన్ చేసి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేసే విధంగా నెహ్రూ ప్రయత్నం చేశారు. మరుసటి రోజున తానే స్వయంగా కార్యకర్తను పరామర్శించి, ఆమెకు ధైర్యం నింపారు. మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ డాక్టర్లకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, స్థానిక టిడిపి నాయకులు జగ్గంపేట అభివృద్ధి కమిటీ డైరెక్టర్, గోకవరం క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు,సిద్ధ సురేష్ పాల్గొన్నారు

# ప్రముఖ గాయని ఆశాభోంస్లే మృతికి సంతాపం

**- గోకవరం గాయకులు వర సాల ప్రసాద్, ఉంగరాల ఆది విష్ణు**





**గోకవరం ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ న్యూస్)**

ఆశాభోంస్లే మృతి సినీ రంగానికి కళారంగానికి తీరని లోటు అని గోకవరం గ్రామానికి చెందిన గాయకులు వరసాల ప్రసాదు ఉంగరాల ఆది విష్ణు అన్నారు. కళకు కులము కాని మతముగాని ప్రాంతం కానీ భాష కానీ అడ్డు రాదని దేశంలో లక్షలాదిమంది అభిమానులను సంపాదించుకున్న ఆశాభోంస్లే జీవితము నిరూపించిందని అన్నారు 1933 సెప్టెంబర్ 8న మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లాలో ఒక గ్రామంలో జన్మించిన ఆశాభోంస్లే చిన్నతనం నుండి గాయని అవ్వాలని పట్టుదలతో కృషిచేసి సినిమా రంగంలో అవకాశాలు దక్కించుకొని బాలీవుడ్లో తిరుగులేని గాయనిగా వేలాది పాటలు పాడి అనేక భాషలలో పాటలు పాడి సినీ నేపథ్య గాయనిగా దేశంలోనే ప్రముఖ గాయనిగా పేరు ప్రఖ్యాతులు పొందారని తెలుగు భాషలో కూడా అనేక పాటలు పాడి దేశవ్యాప్తంగా అనేక భాషలలో అనేక పాటలు పాడి దేశమంతా కూడా తన ప్రతిభా పాటవాలతో శ్రోతలను ఇప్పించినటువంటి మధుర గాయని అమర గాయని ఆశాభోంస్లే అని ఆమె మరణము యావత్ భారత సినీ రంగానికి తీరని లోటని, కళాభిమానులందరికీ బాధాకరమని పేర్కొన్నారు

# లంకెలపాలెం జంక్షన్‌లో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి

**- అడిషనల్ ఎస్పీకి వినతి పత్రం అందజేసిన**

**- సంరక్షణ స్వచ్ఛంద సేవా సంస్థ**

**అధ్యక్షురాలు మడక శివపార్వతి**



**పరవాడ ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):**

తరచూ ప్రమాదాలు జరుగుతూ ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్న లంకెలపాలెం జంక్షన్ లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని అడిషనల్ ఎస్పీకి సోమవారం సంరక్షణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు మడక శివపార్వతి వినతిపత్రం అందజేశారు. అతిపెద్ద నాలుగు రోడ్ల కూడలి అయిన లంకెలపాలెం జంక్షన్ లో ప్రమాదాలు జరగడానికి కారణాలపై పరిశీలన చేయాలని ఆమె కోరారు. అదేవిధంగా గాజువాక నుండి అనకాపల్లి వైపు వచ్చే ఫ్రీ లెఫ్ట్ ను పెంచాలని ఉదయం సాయంత్రం వేళల్లో అనధికారిక పార్కింగ్ లను అరికట్టాలని ఆమె వినతి పత్రంలో పేర్కొన్నారు. ముఖ్యంగా లంకెలపాలెం జంక్షన్ లో రద్దీకి తగ్గట్టుగా ట్రాఫిక్ పోలీస్ సిబ్బందిని పెంచాలని ఫార్మా బస్సుల వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని బొగ్గు మరియు ఫ్లైయాష్ లారీల రవాణాకు సమయపాలన ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బంతి కోరు గోవిందరాజు తెలుగుదేశం నాయకులు కర్రి ప్రసాద్ ఆరి రవికుమార్ మడక తనూ రాజ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి

**- ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి**





**శృంగవరపుకోట ఏప్రిల్ 13.( ప్రజా ప్రతిభ -ఎమ్.రమణ )**

భక్తిభావం మనిషికి మానసిక ప్రశాంతతను ఇవ్వడమే కాకుండా, సమాజంలో ఐక్యతను పెంపొందిస్తుందని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి అన్నారు. సోమవారం కొత్తవలస మండలం, అప్పన్నపాలెం పంచాయతీ పరిధిలోని దత్తి - దన్నిపేట గ్రామాల మధ్య వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ గారితో కలిసి ఆలయ పునర్నిర్మాణ పనులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామ దేవతల అనుగ్రహం వల్ల గ్రామాల్లో పాడిపంటలు సమృద్ధిగా పండుతాయని, భక్తులందరూ ఐక్యమత్యంతో ఆలయ పునర్నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ మాట్లాడుతూ.. ధర్మ పరిరక్షణలో భాగంగా ఆలయాల పునర్నిర్మాణానికి ప్రభుత్వం మరియు దాతల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరిపై మరిడిమాంబ అమ్మవారి దీవెనలు ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, పిఎసిఎస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల వెంకట రమణ, కొత్తవలస గ్రామ పార్టీ అధ్యక్షులు కోరుపోలు అప్పారావు, మండల పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ తిక్కాన పైడిరాజు, టీడీపీ నాయకులు దన్నిన రమేష్, జిన్నాల రాము నాయుడు, స్థానిక కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు దత్తి, దన్నిపేట గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నరు.

# సిహెచ్సిలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం



**ప్రత్తిపాడు/తుని, ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ)**

: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో వివేకానంద సేవా సమితి,హాస్పిటల్ చైర్మన్ వాగు రాజేష్ ఆధ్వర్యంలో 4వ వారం యిమ్మడిశెట్టి చిన ఆంజనేయులు జ్ఞాపకార్థం భార్య సత్యనారాయణమ్మ,కుమారుడు కృష్ణ,వెంకటరత్నం ఆర్థిక సహకారంతో మజ్జిగ పంపిణీ సోమవారం కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆసుపత్రి చైర్మన్ వాగు రాజేష్ మీడియాతో మాట్లాడుతూ దాతల సహకారంతో గత నాలుగు వారాల నుంచి మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని,చుట్టుపక్కల గ్రామాల నుంచి అనేకమంది ఆసుపత్రికి వచ్చే రోగులుకు వేసవికాలం కావడంతో దాహార్తిని మజ్జిగ తీర్చుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రమేష్,గొల్లపూడి త్రిమూర్తులు,వాగు బద్రిష్,చల్లంచర్ల నాగేశ్వరరావు,బుజ్జి బాబు,టీ జగన్,జుత్తుల శ్రీను,స్కూల్ చైర్మన్ శ్రీను,వాగు బాబులు,రాకేష్,చక్రవర్తి,రాజు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన సర్జరీలతో రోగులకు ఉపశమనం

**-అభినందనలు అభినందనలు అందుకుంటున్న**

**-డాక్టర్ సౌమ్య**



**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ) :**

అనుభవం, నైపుణ్యం, సేవా భావం కలగలిపిన వైద్యురాలిగా డాక్టర్ సౌమ్య ప్రసిద్ధి చెందింది. శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్‌లో ఎంఎస్ జనరల్ సర్జరీ వైద్యురాలిగా సేవలందిస్తున్న ఆమె, ఎన్నో విజయవంతమైన శస్త్రచికిత్సలు నిర్వహిస్తూ రోగుల విశ్వాసాన్ని పొందుతున్నారు.సర్జరీలలో మంచి అనుభవం కలిగిన డాక్టర్ సౌమ్య, రోగులతో స్నేహపూర్వకంగా మెలిగి వారికి ధైర్యం నింపడం ప్రత్యేకతగా నిలుస్తోంది. ఇటీవల లాప్రోస్కోపిక్ విధానంలో గాల్ బ్లాడర్‌లో ఉన్న రాళ్లను తొలగించి ఒక రోగికి ఉపశమనం కలిగించడం ద్వారా మరోసారి తన ప్రతిభను చాటుకున్నారు.అలాగే లాప్రోస్కోపిక్ ఆపెండికెక్టమీ, కోలెసిస్టెక్టమీ, హెర్నియా శస్త్రచికిత్సలు, గర్భాశయ సంబంధిత కణితులు, రొమ్ములో గడ్డలు, వరిబీజం, పైల్స్, ఫిస్టులా వంటి పలు రకాల శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు.ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ డి.డి. నాయుడు మాట్లాడుతూ, డాక్టర్ సౌమ్య అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. తమ ఆసుపత్రిలో వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, అత్యవసర పరిస్థితుల్లో 9247875661 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూ జే) సమావేశంలో కంబాల



**గోకవరం ఏప్రిల్ 13 ( ప్రజా ప్రతిభ న్యూస్)**

పోలవరం జిల్లా రంపచోడవరం ఆర్కే రిసార్ట్స్ లో సోమవారం జరిగిన ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూ జే) పోలవరం జిల్లా సమావేశంలో జిల్లా జర్నలిస్టుల ప్రత్యేక ఆహ్వానం మేరకువిశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.తొలిత ఆయనకు జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలతో సత్కరించి మెమొంటో అందజేశారుఈ సందర్భం గా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమ, అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. వారికి ఎప్పుడు అండగా ఉంటానని అన్నారుఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, జర్నలిస్టుల యూనియన్ సభ్యులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్గంపేట నియోజకవర్గ బిఎల్‌ఏ -2 కార్యశాల సమావేశం

**- ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్సీ సోము వీర్రాజు**



**గోకవరం ఏప్రిల్ 13 ప్రజా ప్రతిభ న్యూస్**

కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గ బిఎల్ఏ -2 కార్యశాల సమావేశం జగ్గంపేట పరిణయ ఫంక్షన్ హాల్ లో ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ ఎనిమిరెడ్డి మాలకొండయ్య కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జ్ దాట్ల కృష్ణ వర్మ , జగ్గంపేట నియోజకవర్గం బిఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు జిల్లా బిఎల్ఏ సభ్యులు దువ్వరి సుబ్రహ్మణ్యం దాట్ల సూర్యనారాయణ రాజు హాజరైయ్యారుతొలిత ఎమ్మెల్సీ సోము వీర్రాజు జ్యోతిప్రజ్వాల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారుఅతిథులకు కంబాల శ్రీనివాసరావు గారు మొక్కను, అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారుఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం బిఎల్ఏ-1 గా కంబాల శ్రీనివాసరావు ని అధిష్టానం నియమించడం జరిగిందన్నారుఅతి తక్కువ కాలంలోనే కంబాల శ్రీనివాసరావు 248 మందిని బిఎల్ఏ-2 నియమించి రాష్ట్రంలో ప్రథమంగా నిలిచారని కొనియాడారుబూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు

## నూనె వారి పెళ్లి వేడుకలో పాల్గొన్న కంబాల



**గోకవరం ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ న్యూస్)**

తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం సీతారాంపురం గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన నూనె వారి పెళ్లి వేడుకలోవిశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారు పాల్గొన్నారునూతన వధువు, వరులు శివ వెండ్స్ నాగలక్ష్మిలను ఆశీర్వదించి, వధువుకు పట్టు చీరను బహుకరించారుఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భార్యను చంపిన భర్త..

**- భర్త కూడా అదే కత్తితో పీకకోసుకొని**

**తుది శ్వాసలో అంబులెన్స్ తరలింపు..**



**సీతానగరం ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ న్యూస్)**

తూర్పుగోదావరి రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం రఘుదేవపురం వడ్డిగూడెం గ్రామానికి కోట నూకరాజు (75,సం) భార్య సుబ్బలక్ష్మిని కత్తితో పీక కోసి దారుణంగా హతమార్చాడు. అనంతరం నూకరాజు అదే కత్తితో పీక కోసుకోవడంతో రాజమండ్రి గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించారు. 20,రోజుల క్రితం నూకరాజు కొడుకు శ్రీను గుండెపోటుతో మరణించారు. దీనిపై సీతానగరం సీఐ ఎస్ వి వి ఎస్ మూర్తి పరివేక్షణ పోలీసులు విచారణ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు.

## ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి కుమార్తె రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న కంబాల



**గోకవరం ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ న్యూస్)**

తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి కెనాల్ రోడ్డు ఆర్ఎంజీ రాయల్ సిటీ లే అవుట్ వద్ద ఆదివారం రాత్రి జరిగిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుమార్తె, అల్లుడు సనాతని జనార్ధన్ రెడ్డి రిసెప్షన్ వేడుకలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. నూతన వధువు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కుంతి దేవి అమ్మవారి ఆలయ శంకుస్థాపనలో పాల్గొన్న కంబాల

**- ఆలయ నిర్మాణానికి 5 లక్షలు రూపాయలు విరాళం ప్రగటన**

**గోకవరం ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ న్యూస్)**

తూర్పుగోదావరి జిల్లా దేవిపట్నం మండలం ఫజుల్లాబాద్ గ్రామంలో కుంతి దేవి అమ్మవారి ఆలయ శంకుస్థాపన కార్యక్రమానికివిశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆదివారం ముఖ్య అతిధిగా పాల్గొన్నారుతొలిత కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆయనకు పూలమాలలతో ఘన స్వాగతం పలికారుఆలయ నిర్మాణానికి కంబాల శ్రీనివాసరావు 5 లక్షలు రూపాయలు విరాళం ప్రకటించారు.



## జిల్లా కలెక్టర్, పోలవరం

## జిల్లా ప్రజా ఫిర్యాదుల పరిష్కారం

**పోలవరం ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ న్యూస్)**



వ్యవస్థ (PGRS) కార్యక్రమాన్ని 15.04.2026 (బుధవారం) ఉదయం 11:00 గంటలకు ఐటిడిఏ చింతూరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు తెలియజేయడమైనది.ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్‌కు చెందిన ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు మరియు వినతులను నేరుగా జిల్లా కలెక్టర్‌కి తెలియజేసుకునే అవకాశం కల్పించబడింది.అందువలన, ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన పత్రాలు, ఆధారాలతో కలిసి హాజరై తమ ఫిర్యాదులను సమర్పించవలసిందిగా కోరడమైనది.అలాగే, ప్రజా ప్రతినిధులు మరియు మీడియా ప్రతినిధులు గమనించగలరు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు కూడా హాజరై, వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుంటారు.ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ, చింతూరు

## సర్వే ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలి



**పోలవరం జిల్లా బ్యూరో :ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ )**

పోలవరం జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో జరుగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని గిరిజన రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సోమవారం రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన కలెక్టర్ గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ (274/16) ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. సర్వేలు నిబంధనలకు అనుగుణంగా జరగడం లేదని, ముందస్తు సమాచారం లేకుండానే కొలతలు తీస్తున్నారని తెలిపారు.రీ-సర్వే నిబంధనల ప్రకారం సరిహద్దు భూస్వాములకు ముందుగా నోటీసులు ఇచ్చి, వారి సమక్షంలో సర్వేలు నిర్వహించాల్సి ఉండగా, అనేక ప్రాంతాల్లో ఈ విధానం పాటించడం లేదని పేర్కొన్నారు. దీంతో భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే సర్వే ప్రక్రియలో సమానత్వం పాటించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రతి రైతుకు సమాన అవకాశాలు కల్పిస్తూ, ఎటువంటి వివక్ష లేకుండా సర్వేలు జరగాలని కోరుతున్నారు. సిబ్బంది పనితీరుపై కూడా సమీక్ష అవసరమని సూచిస్తున్నారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని సర్వే ప్రక్రియను సక్రమంగా అమలు చేయాలని, స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో డివిజన్ కోఆర్డినేటర్ పీతప్రసాద్, పరదా శివరామకృష్ణ, బల్లెం గంగాభవాని, రాజన్న దొర, చిట్టిబాబు, సూరిబాబు, మల్లికార్జున, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కావాలి

**- జనసేన నేతల పిలుపు**



**పోలవరం జిల్లా బ్యూరో:ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ )**

రాబోయే పంచాయతీ ఎన్నికలకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే సంసిద్ధంగా ఉండాలని పార్టీ మండల అధ్యక్షుడు మల్ల దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు.మారేడుమిల్లి మండలంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతి గ్రామంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వాటిపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ పార్టీ కార్యక్రమాలను చురుకుగా నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు.రాబోయే ఎన్నికల్లో పొత్తు ధర్మాన్ని పాటిస్తూ జనసేన పార్టీ తరఫున సమన్వయంతో పోటీ చేయాలని, విజయం సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఇప్పటి నుంచే గ్రామ పంచాయతీ స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ముందుకు సాగాలని పేర్కొన్నారు.యూత్ అధ్యక్షుడు బి. సత్య మాట్లాడుతూ యువత చురుకైన పాత్ర పోషించాలని, పార్టీ విజయానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుస్థిర ఆస్తుల లక్ష్యంతో ఉపాధిహామీ పనులు నిర్వహించాలి

## - కలెక్టర్ కె. దినేష్ కుమార్






**పోలవరం జిల్లా బ్యూరో :ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ )**

గిరిజన ప్రాంతాల్లో ఉపాధిహామీ పనులు సుస్థిర ఆస్తుల సృష్టికి దోహదపడేలా నిర్వహించాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.వి.బి.జి రాంజీ పథకం అమలుపై ఏపీడీలు, ఏపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో రోజుకు 90 వేల మ్యాన్‌డేస్ లక్ష్యంగా పనులు కల్పించాలని, నెలకు 8 లక్షల మ్యాన్‌డేస్ సాధించేలా కృషి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఏజెన్సీ ప్రాంతాల్లో చేపడుతున్న పనులను సకాలంలో పూర్తి చేయడమే కాకుండా, గ్రామాల్లో సుస్థిర ఆస్తుల అభివృద్ధి దిశగా ఉపాధి పనులు ఉండాలని సూచించారు. అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ స్థానికులతో చర్చించి కొత్త పనులను గుర్తించి నివేదికలు సమర్పించాలని తెలిపారు.జిల్లాలో ప్రారంభించిన ఉపాధి పనులను వేగవంతం చేసి, ప్రతి జాబ్‌కార్డు కలిగిన కుటుంబానికి గరిష్ఠంగా 125 రోజుల ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తాను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, పనుల అమలులో ఎక్కడైనా లోపాలు ఉంటే సంబంధిత సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లాలో ఉపాధిహామీ పనులను సమర్థవంతంగా అమలు చేస్తే శ్రామికుల సంక్షేమంతో పాటు జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా మండలాల వారీగా సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజనీర్ల వివరాలను ఆయన సమీక్షించారు.ఈ సమావేశంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్, ఏపీడీ ఎల్. రాంబాబు, ఏపీఓలు బి. సత్యనారాయణ, ప్రకాష్, అరవాలు, సురేష్, స్వామి, మణికుమారి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై సాధిక్‌ను కలిసిన వైసీపీ నాయకులు



**వరరామచంద్రపురం, ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ ):**

వి ఆర్ పురం పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సైసాధిక్ ను సోమవారం మండల వైసీపీనాయకులు,మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎస్సైను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, వైస్ మండల ప్రెసిడెంట్లు బంధం రాజు, వడ్డాణపు చిన రాజారావు, ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతారావు కడుపు సాయి,శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**వెదురుకుప్పం ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ ):**

వెదురుకుప్పం వెదురుకుప్పం మండల ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రజల సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి. ఎం. థామస్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డి.ఆర్.ఓ కె. మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ప్రజలు తమ వివిధ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులు వాటిని త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పోషణ పక్వాడ
## కార్యక్రమం అంగన్వాడి సెంటర్ కోగిలి



**చిట్టమూరు ఏప్రిల్ 13 ప్రజా ప్రతిభ**

తిరుపతి జిల్లా కోట ప్రాజెక్ట్ చిట్టమూరు మండలం కోగిలి పంచాయతీలోని కోగిలి విలేజి అంగన్వాడి సెంటర్ నందు సి.డి.పి.ఓ ముని కుమారి గారి ఆదేశాల మేరకు సూపర్వైజర్ కవిత గారి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మన స్థానిక సంప్రదాయ ఆహారం గురించి ఫోన్లు నుండి డైవర్ట్ చేసే అనుబంధాల వైపు, ఆటలవైపు తిప్పే పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకు ఎంపిక చేసే విధానాలు గురించి మరియు శరీరం బలంగా, ఆరోగ్యంగా ఉండడానికి సహాయపడే ఆహారం పోషకాహారం అని వివరించింది. అంటే పాలు, గుడ్లు,కూరగాయలు పండ్లు,పప్పు దినుసులు వంటి వాటిలో పోషకాలు లభిస్తాయి అని వివరించారు.(1) గర్భిణీ స్త్రీలు,బాలింతలు ఆరోగ్యంగా మెరుగుపరచడం.(2) పిల్లల స్టిట్టింగ్ (ఎత్తు పెరగకపోవడం తగ్గించడం )(3) తక్కువ బరువు సమస్యలు తగ్గించడం. అంగన్వాడి కేంద్రాల ద్వారా సేవలందించడం, మొబైల్ యాప్ ల ద్వారా ఆరోగ్య సమాచారం నమోదు చేయడం, పిల్లల బరువు, ఎత్తు పర్యవేక్షణ, పోషకాహారం గురించి అవగాహన కల్పించడం. వంటి వాటి గురించి వివరించడం జరిగింది.ఈ సమావేశంలో అంగన్వాడీ కార్యకర్తలు పార్వతి, బాలమణి, రాజమ్మ, హెల్పర్లు తల్లులు, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు

## విశ్వోదయ ప్రభుత్వ
## డిగ్రీ కళాశాలలో స్త్రీ శక్తి కార్యక్రమం...



**వెంకటగిరి, ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ ):**

భారత పార్లమెంటు ఆమోదించిన నారీశక్తి వందన అధినియం బిల్లు/ మహిళా రిజర్వేషన్ బిల్లు ను అమలులోకి తీసుకురాబోతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు స్త్రీ శక్తి కార్యక్రమాలను సోమవారం విశ్వోదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు అందరికీ మహిళా రిజర్వేషన్ బిల్లుపై అవగాహన కల్పిస్తూ అలాగే వారి యొక్క సందేహాలను నివృత్తి చేస్తూ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయ శేఖరం నేతృత్వంలో అధ్యాపకులు, విద్యార్థులు విశేష సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## వెంకటగిరి కోర్టు ఆవరణంలో
## న్యాయవాదులు విధులు బహిష్కరణ....




**వెంకటగిరి, ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ ):**

చిలకలూరిపేట లో దారుణం గా ఒంగోలు బార్ అసోసియేషన్ యువ న్యాయవాది శ్రీరామ్ హరిప్రసాద్ హత్య ను ఖండిస్తూ ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి సివిల్ జడ్జ్ కోర్టు ఆవరణంలో వెంకటగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో సోమవారం న్యాయవాదులు విధులను బహిష్కరించారు. వెంకటగిరి బార్ అసోసియేషన్ న్యాయవాదుల ఆధ్వర్యంలో లాయర్లు ఐక్యతతో కోర్టు బయట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భం గా వెంకటగిరి బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు మాట్లాడుతూ జనరల్ సెక్రటరీ నరేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో న్యాయవాదులపై హత్యలు దాడులు ఖండిస్తూ ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని పేర్కొన్నారు. పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులు హత్యలు ఖండిస్తూ హత్య చేసిన దుండగులకు ఎలాంటి బెయిల్ పిటిషన్ వేయరాదని రాష్ట్ర లోని బారు అసోసియేషన్ న్యాయవాదులను ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దుప్పటి నాగమోహన్, జనరల్ సెక్రెటరీ పాలూరు నరేంద్రబాబు, జాయింట్ సెక్రెటరీ పాకనాటి కిషోర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కృష్ణప్రియ, హరిప్రియ, రోంటాల వాసు , మాజీ వైస్ ప్రెసిడెంట్ అద్దంకి గాంధీ ,మాజీ జనరల్ సెక్రెటరీ పెట్లూరు రాంప్రసాద్, సీనియర్ న్యాయవాదులు సుంకర రాజేష్, దుగ్గి రాజారావు, హరినాథ్ రెడ్డి, గుండు మనోజ్ కుమార్, మాజీ జాయింట్ సెక్రెటరీ డి గురు ప్రసాద్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐను కలిసిన జనసేన నాయకులు



**వరరామచంద్రపురం, ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ ):**

జనసేన పార్టీ వి.ఆర్.పురం మండల నాయకుల ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఎస్.కె సాధిక్ ను మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. స్వీట్ ఇచ్చి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సాయికృష్ణ మాట్లాడుతూ, ప్రజా సమస్యలు తీరుస్తూ, శాంతి భద్రతల విషయం లో తమదైన శైలిలో రక్షణకు చర్యలు చేపట్టాలని, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం పై దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని, మండలంలో తమదైన ముద్రవేయాలని అన్నారు. ఎస్సై సాధిక్ మాట్లాడుతూ, మండల ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, కొన్ని సందర్భాల్లో పరస్పర సహకారం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు బాగుల ప్రమీల రాణి,మండల ప్రధాన కార్యదర్శి కోట్ల రామ్మోహన్ రెడ్డి, మండల కార్యదర్శి బాబుల అంజనరావు,మండల యూత్ ప్రెసిడెంట్ ముంజపు సాయిరాం, సీనియర్ నాయకులు మాదిరెడ్డి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు మాచర్ల వేణుబాబు, ముంజపు శ్రీరామ్,నాయకులు కెచ్చల పోసి రెడ్డి, కోట్ల రాజిరెడ్డి, కొత్తూరి శేషు, పవన్ కళ్యాణ్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## చెత్త సేకరణ రిక్షాలు పంపిణీ



**వరరామచంద్రపురం, ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ ):**

వి.ఆర్. పురం మండల ప్రజా పరిషత్ పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలకు సోమవారం చెత్త సేకరణ రిక్షాలు ( ట్రై సైకిల్స్ ) పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కారం లక్ష్మి సమక్షంలో జరిగింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. ఇమ్మానుయేల్ ట్రై సైకిల్స్ మరియు ఎలక్ట్రికల్ ఆటో ను సంబంధిత పంచాయతీలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, స్వచ్ఛ భారత్ మరియు స్వచ్ఛ ఆంధ్ర 2047 లక్ష్యాల సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు అనుగుణంగా, మండలంలోని ఏ గ్రామ పంచాయతీ కూడా అపరిశుభ్రంగా ఉండకుండా చూడటానికి ఈ పంపిణీ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రతను మరింత మెరుగుపరచడానికి ఈ ట్రై సైకిల్స్ ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, గ్రామ పంచాయతీ సర్పంచులు, గ్రామ పెద్దలు, పంచాయతీ అభివృద్ధి అధికారులు, మండల ప్రజా పరిషత్ సిబ్బంది మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సాగునీటి భద్రత - సాగు నీటి సంఘాల
## బాధ్యత" పై (జలధార) గ్రామ సభ సమావేశం




**వరరామచంద్రపురం, ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ ):**

వి.ఆర్.పురం మండలం వడ్డిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయము లో ప్రత్యేక అధికారి, మండల అభివృద్ధి అధికారి ఇమ్మానుయేల్ అధ్యక్షతన " సాగునీటి భద్రత – సాగు నీటి సంఘాల బాధ్యత" (జలధార) గ్రామ సభ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇమ్మానియేల్, జనసేన టిడిపి మండలాధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,ములకాల సాయికృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోటను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం లో అధికారులు,ప్రజలు, నాయకులు అందరూ భాగస్వామ్యం అవ్వాలని, సమిష్టి కృషితో మండలం లో నీటి నిల్వలు పెంచాలని, రెండవ పంట పండించే విధంగా రైతులకు సహకారం అందించాలని, అదేవిధంగా మండలంలో మరియు వడ్డిగూడెం పంచాయతీలోని నీటి సమస్యలు, డ్రైనేజీ, రోడ్లు ఇలా అనేక సమస్యలపై దృష్టి పెడతామని, అభివృద్ధి విషయంలో కూటమి ప్రభుత్వం, ఉపముఖ్యమంత్రి,పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎన్నో మార్పులు చేశారని, చివరి స్థానంలో ఉన్న పంచాయతీరాజ్ శాఖ ను దేశంలోనే మొట్టమొదటి స్థానానికి తీసుకొచ్చిన ఘనత పవన్ కళ్యాణ్ ది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి పాముల ప్రసాద్,కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి,ఆశ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న నేదురుమల్లి...





**వెంకటగిరి, ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ ):**

కడపలోని కె. యస్. ఆర్. యం ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్నకె. యస్. యన్. ఆర్ ట్రోఫీ--2026 క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. ఈ పోటీలకు సోమవారం ముఖ్య అతిథిగా ఎన్.బి.కె.ఆర్ విద్యాసంస్థల అధినేత నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయనకు కె. యస్. ఆర్. యం విద్యాసంస్థల చైర్మన్ చంద్ర ఓబుల్ రెడ్డి (నాని ) ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహిస్తున్న వివిధ క్రీడా పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులను నేదురుమల్లి పరిచయం చేసుకుని, అభినందించారు.క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ, శారీరిక ధారుడ్యం, మానసికోలాసం పెంపొందిస్తాయని, విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, నిర్వాహకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ అమలు



**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ):**

మన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా నేతన్నలకు ఉచిత కరెంట్ 200యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు ఈ నెల 1వ తేదీన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మన శాసనసభ్యులు డా॥శ్రీశ్రీ పాశిశీ సునీల్ కుమార్ ఆదేశాల మేరకు చెన్నూరు గ్రామంలో నెల్లూరు జిల్లా వీవర్స్ డిపార్ట్మెంట్ డి ఓ ప్రసాద్ ఆధ్వర్యంలో తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి సమక్షంలో మాజీ చేనేత సొసైటీ అధ్యక్షుడు కటికాల.శ్రీనివాసులు ,రాజనాల సారథ్యంలో చేనేత కార్మికుల ఉచిత విద్యుత్ పథకం నమోదు వారోత్సవం కార్యక్రమం ద్వారా నేతన్నలు నుండి అప్లికేషన్లు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం ద్వారా చెన్నూరు గ్రామంలో ఉన్న 250 మంది చేనేత కార్మికుల కుటుంబాలకు మన రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉచిత కరెంట్ లబ్ది చేకూరుతుంది అని అన్నారు.నేతన్నలకు కొంత మందికి కరెంట్ మీటర్లు వారి తల్లితండ్రుల పేరు మీద ఉన్నాయని వాటి అన్నింటిని మన శాసనసభ్యులు సహకారంతో విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి అవి కూడా మార్పు చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు పడాల.చలపతి,వెంకటప్పయ్య, చంద్ర ,మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## ఆకలితో ఉన్నవారికి అన్నదానం..

### - పుట్టినరోజును సేవా దినంగా మార్చిన దంపతులు



**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ):**

నెల్లూరు జిల్లా గూడూరు 13/042026 వ తేదీన సోమవారం ఉదయం 11:00 గంటలకు గూడూరు పట్టణానికి చెందిన అత్తి మంజరి గోపాల్, మల్లేశ్వరి దంపతుల కుమారుడు రామ శివకృష్ణ పుట్టినరోజు సందర్భంగా చిల్లకూరు మండలం చిల్లకూరు కట్టకింద ఉన్న శారద నగర్ లో ఎలాంటి ఆర్భాటాలకు దూరంగా, ఆకలితో ఉన్నవారికి ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా వీరు నిత్యం అన్నదానం చేస్తూ, అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తున్నారు. డబ్బుతో కాకుండా దయతో చేసే సేవ ఎప్పటికీ కొనసాగుతుందని వీరు నిరూపించారు. సమాజానికి ఏదైనా ఇవ్వాలనే వీరి తపన రేపటి తరానికి స్ఫూర్తినిస్తుంది.కృపసేవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు ఆడంబరంగా జరుపుకోకుండా పేదలకు సహాయం చేస్తే అందులో ఉన్న తృప్తి మరెందులోనూ ఉండదన్నారు. రామ శివకృష్ణ పుట్టినరోజున వృద్ధులకు,చిన్నారులకు అన్నదానం చేయడం వారికి ఎంతో సంతృప్తిని ఇచ్చింది.అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కటకం శ్రీనివాసులు,ఉపాధ్యక్షుడు అత్తి మంజరి గోపాల్ సభ్యులు పర్వతాల రమేష్, పేయ్యల రమణయ్య, చవల సురేంద్ర, కసుకుర్తి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కోట్లు విలువైన ప్రభుత్వ స్థలాన్ని

# కాపాడాలని తహసీల్దార్‌కు వినతి...

**వెంకటగిరి,ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ ):**

వెంకటగిరి పట్టణం నడిబొడ్డున విశ్వోదయ కళాశాల అనుభవంలో ఉన్న 3 ఎకరాల ప్రభుత్వ స్థలంపై కబ్జాదారుల కన్ను పడిందని రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని, ఈ స్థలాన్ని కాపాడాలని సోమవారం ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పి. జి. ఆర్. ఎస్ లో తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివి రమణయ్య మాట్లాడుతూ సర్వే నంబర్ 199-3,199-4,199-5,200-2 లో ఉన్న మూడు ఎకరాల ప్రభుత్వ స్థలంలో 1965లో తాలూకా సమితి కార్యాలయం, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మించడం జరిగిందన్నారు. ఈ భవనాల్లోనే ప్రైవేటు యాజమాన్యం 1968లో విశ్వోదయ కళాశాలను ప్రారంభించారని తెలిపారు. అనంతరం1974 లో యాజమాన్యం సర్వేనెంబర్ 201 లో 13.88 ఎకరాల భూమిని కొనుగోలు చేసి కళాశాలను అందులోకి మార్చారని, అయినప్పటికీ సమితి భవనాల్లో కళాశాల అనుబంధ హాస్టల్ నడిచేదన్నారు. మున్సిపల్ కార్యాలయం, సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం ఈ స్థలంలోనే మంజూరు కావడంతో శిథిలావస్థలో ఉన్న సమితి భవనాలను కూల్చివేశారని తెలిపారు. పేరడంగుల్లో పట్టాదారులుగా అబ్దుల్ కరీం సాహెబ్, దంపెల్ల వెంకటసుబ్బయ్య పేర్లు ఉన్నాయని వారికి వారసులు ఉన్నారనే పేరుతో కొద్దిమందిని చూపించి ఈ స్థలాన్ని కాజేయడానికి కబ్జాదారులు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారని తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఈ స్థలాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి బాలకృష్ణయ్య మాట్లాడుతూ పట్టణం నడిబొడ్డున ఉండే విలువైన ప్రభుత్వ స్థలాలు ఇటీవల కాలంలో ఎక్కువగా కబ్జాకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విశ్వోదయ అనుభవంలో ఉన్న ఈ ప్రభుత్వ స్థలాన్ని అందరూ కాపాడుకోవాలని కోరారు.



పట్టణంలో 12 చెరువులు ఉన్నాయని వీటిని కబ్జాకు గురికాకుండా చూడాలన్నారు. కైవల్యానది బఫర్ జోన్ ఆక్రమణలను తొలగించాలని తెలిపారు .

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ):**

కలెక్టర్ హిమాన్షు శుక్లా, డిఆర్ఓ విజయ్ కుమార్, , తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్ హరిశ్చంద్రారెడ్డి తెలుగు గంగ స్పెషల్ అధికారి(ఎల్ ఎ) వంశీ కృష్ణ , డి.పీ.ఓ వసుమతి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగ శేఖర్ అర్జీలను స్వీకరించారు.నెల 15 వ తేది నుండి మండలాల వారీగా సంబందిత అధికారులతో కలసి ఉదయం 6 గంటల నుండి ఆయా మండలాలో పర్యటించి క్షేత్ర స్థాయిలో సమస్యల పరిష్కారానికి శ్రీ కారం.జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు మరియు పింఛన్లకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. ఎంప్లాయీస్ కి- పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ అప్ లోడ్ విషయములో కొన్ని శాఖలు ఇంకా మొదలు పెట్టలేదని, మరికొన్ని శాఖలు వెనకంజలో ఉన్నాయన్నారు. శాఖల వారీగా సమీక్షించి కి- పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ ప్రక్రియను పూర్తిచేయాలని ఆయన సూచించారు. ఈ నెల 15 వ తేది నుండి మండలాల వారీగా సంబందిత అధికారులతో కలసి ఉదయం 6 గంటల నుండి ఆయా మండలాలో పర్యటించి క్షేత్ర స్థాయిలో సమస్యల పరిష్కారానికి శ్రీ కారం చుట్టనున్నామని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో సమాచార హక్కుచట్టం అమలులో భాగంగా ఆయా అధికారులు విధిగా ఆన్ లైన్ లో నమోదు కావాలని ఆయన సూచించారు.ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లును జిల్లా అధికారులు చేపట్టారు. వీటిలో సహాయకులతో కూడిన అర్జీల స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూ లైన్లు తదితర ఏర్పాట్లు



చేయడంతోపాటు షామ్యానలు వేసి నీడను కల్పించారు. సోమవారం జరిగిన ప్రజాపిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదుల స్వీకరణ త్వరితగతిన పరిష్కారానికి డివిజనుల వారీగా రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక కౌంటర్లను తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసి అర్జీల సత్వర పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

## కొండాపురంలో గ్రామసభ



**వాకాడు ఏప్రిల్ 13 ప్రజా ప్రతిభ**

తిరుపతి జిల్లావాకాడు: మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపీ పి డి ఓ సాయిప్రసాద్ అధ్యక్షతన సోమవారం ఉదయం గ్రామ సభ జరిగినది. ఈ గ్రామ సభలో టిడిపి సీనియర్ నాయకుడు టి మోహన్ నాయుడు పాల్గొని పంచాయతీ పరిధిలో ఉన్న అన్నాచెరువు,పెద్ద చెరువు పొర్లు కట్లు మరమ్మత్తులు, పంట కాలువలు పరమతులు చేపట్టేందుకు తీర్మానం చేయాలని ప్రతిపాదించగా, పంచాయితీ ప్రత్యేక అధికారి అంగీకరించారు. పంచాయతీ పరిధిలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, పౌరులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని మోహన్ నాయుడు సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఏ ఈ శ్రీనివాస రావు,జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## గత మీ పాలనలో ఎం చేశారని జువ్వలదిన్నెకు వస్తున్నారు మాజీ ముఖ్యమంత్రి

### - క్యాంప్ కార్యాలయం ప్రెస్ మీట్ లో ప్రశ్నించిన గూడూరు ఎం ఎల్ ఎ డాక్టర్ పాశిం సునీల్ కుమార్

**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ):**

నెల్లూరు జిల్లా జువ్వల దిన్నెలో అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు ద్వారా దేశంలోనే తొలి అటానమస్షిప్ యార్డ్ ను జువ్వల దిన్నె లో అభివృద్ధి చెందుతుంది. దీని ద్వారా దేశీయ రక్షణ తయారీ సామర్థ్యాలను బలోపేతం చేయడం, దేశసముద్ర, సాంకేతిక సామర్థ్యాల అభివృద్ధి, 45 కోట్ల పెట్టుబడితో వెయ్యి మందికి పైగా ఉద్యోగాలు కల్పిస్తున్నాం.ఇది ఏర్పాటు చేయడంతో షిప్ బిల్డింగ్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధనఅభివృద్ధి రంగాలలో యువతకు అవకాశాలు వస్తాయి.288.80 కోట్ల పెట్టుబడితో షిప్పింగ్ హార్బర్ ఏర్పాటు చేశాం.దీని వలన 25 వేల మత్సకార కుటుంబాలు జీవితాలు మారుతాయి.ప్రతి ఏడాది ఈ హార్బర్ ద్వారా 41 వేల టన్నుల చేపల దిగుబడి జరుతుంది.అభివృద్ధి ని అడ్డు కోవడమే లక్ష్యంగా వై సి పి కుట్రలు చేస్తుంది.గతంలో 5 ఏళ్ళ లో ఒక హార్బర్ ను అయిన ఏర్పాటు చేశారా?ఇక్కడకు వచ్చే పరిశ్రమలను ఇతర రాష్ట్రాలకు తరిమేశారు.కియా పరిశ్రమ వాల్లని బెదిరించారు, అమరరాజ కంపెనీ పై నిందలు వేసితెలంగాణకు తరిమేశారు.ఈ నెల 15న జువల దిన్నెఏం చేశారని జగన్మోహన్ రెడ్డి గారు నెల్లూరు పర్యటన కొస్తున్నారు.గతంలో మీరు ఇచ్చిన అడ్డగోలు జి ఓ ల వలన రామాయపట్నం పోర్ట్ తోపాటుగాజువ్వలు దిన్నెలో హర్బర్ కట్టే అవకాశం లేకుండ పోయింది.130 కోట్లు కేంద్రం నిధులు 150 కోట్లు రాష్ట్రం విధులు కలిపి ఈ రోజు288 కోట్లతో షిపింగ్ హార్బర్ ఏర్పాటు చేస్తున్నాం.128 ఎకరాలలో 200 పైగా బోట్లు నిలిచేల హార్బర్ నిర్మాణం చేస్తున్నాం. వై సి పి వాళ్ళకు జువలదిన్నె గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు.

## కలెక్టర్ గ్రీవెన్స్ డేలో గ్రామస్తులు నిరసన

### - ముఖ్య అధికారులపై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టాలని

### వారిని సస్పెండ్ చేయాలని కోరుతూ సురాయిపాలెం గ్రామస్తులు



**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 13(ప్రజా ప్రతిభ):**

సురాయిపాలెం గ్రామానికి చెందిన కొందరు గ్రామస్తులు నిరసన తెలిపారు.వివరాల్లోకి వెళితే దండే పెంచలమ్మ 19 88లో స్థలం కొనుక్కుని కాలనీ ఇల్లు నిర్మించుకున్నారు అక్కడే నివాసం ఉంటూ ఉండేవారు ఇటీవల కూలి పనులు కోసం గ్రామం విడిచి వెళ్లారు కూలి పనులు ముగించుకుని వచ్చి కాపురం ఉంటున్న వారిని అక్కడే ఉన్న సమీప బంధువైన వీఆర్ఏ పెంచలయ్య వారి కుటుంబ సభ్యులు దొంగ పత్రాలను సృష్టించి అత్త కోడళ్ళు ఆస్తులు ఇచ్చుకున్నట్టు రాసుకుని ఆ పత్రాలను చూపించి ఇంటిలో ఉంటున్న మమ్ములను బయటకు లాగివేసి ఇంట్లో ఉన్న సామాన్లను బయట విసిరి పారవేశారు పై విషయాన్ని నేను పొదలకూరు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చారని ఎస్సై మా పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని బెదిరించాడని తరువాత ఎస్పీ గ్రీవెన్స్ డే లో కూడా కంప్లైంట్ ఇచ్చామని ఇచ్చిన తరువాత ఎస్సై రాత్రివేళ జీప్ లో కొందరు కానిస్టేబుల్ తో వచ్చి మమ్ములను ఇంటిలో ఉండవద్దని బూతులు తిడుతూ బెదిరించాడు అని బాధితురాలు తెలియజేసింది, అదే కాక కలెక్టర్ గ్రీవెన్స్ డే లో ఇంటిని కొలతలు వేసి ఆ ఇంటిని మాకు ఇవ్వాలని కోరింది కానీ తప్పు చేసింది రెవిన్యూ డిపార్ట్మెంట్ లోనే పనిచేస్తున్న వీఆర్ఏ కాబట్టి అధికారులందరూ పలుమార్లు కొలతలు వేస్తామని నోటీసులు ఇచ్చి అతనికి వత్తాసు పలుకుతూ మా ఇంటిని కబ్జా చేసేందుకు అందరూ అధికారులు కుమ్మక్కై మమ్ములను బతకనీకుండా చేస్తున్నారని అందరి అధికారులపై ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేసి వారిని సస్పెండ్ చేయాలని కలెక్టర్ కి అర్జీ ఇస్తూ నిరసన తెలిపారు.

## ప్రత్యేక ఆధార్ శిబిరాలు

# సద్వినియోగం చేసుకోవాలి

**నాతవరం, ఏప్రిల్,13, ప్రజా ప్రతిభ**

ఈ నెల 15 నుంచి మండలంలో ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు నాతవరం ఎంపీడీఓ ఎంఎస్.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15, 16 తేదీల్లో నాతవరం, డీ. యర్రవరం, 17న నాతవరం, వైడి.పేట, 18న చమ్మచింత, వైడీ.పేట, 21న గుమ్ముడుగొండ, శృంగవరం, 22న గొలుగొండపేట, శృంగవరం, 23, 24 మన్యపురట్ల, ఎంబిపట్నం గ్రామాల్లో ఈ శిబిరాలు జరుగుతాయన్నారు. కావున ఆధార్ అప్డేట్, పేర్లు, చిరునామా, తేదీ మార్పులు చేర్పులు చేసుకోవచ్చునని చెప్పారు. ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు



# ఎలమంచిలి జీవిత బీమా కార్యాలయంలో దస్త్రం పూజ

- విశిష్ట పూజల నడుమ నూతన సంవత్సర వ్యాపార ప్రారంభోత్సవం

- కార్యక్రమంలో పాల్గొన్న బ్రాంచ్ మేనేజర్ ఎస్ .రాంబాబు, ఏబీఏం శ్రీకాంత్ డెవలప్మెంట్ ఆఫీసర్స్, కార్యాలయ సిబ్బంది, ఎల్ఐసి ఏజెంట్లు, పాలసీదారులు

పాలసీదారుల శ్రేయస్సు భద్రత లక్ష్యంగా ప్రత్యేక పూజలు



**అనకాపల్లి జిల్లా బ్యూరో/ ఎలమంచిలి ప్రజా ప్రతిభ ఏప్రిల్ 13:**
2026-27 ఆర్థిక సంవత్సరం సంబంధించి ఎలమంచిలి జీవిత బీమా కార్యాలయంలో ఘనంగా ఎల్ఐసి దస్త్రం పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఎస్ .రాంబాబు ఏబీఎమ్ జీ శ్రీకాంత్, డెవలప్మెంట్ ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది ఎల్ఐసి ఏజెంట్లు పాలసీదారులు పాల్గొన్నారు. నూతన వ్యాపార ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎల్ఐసి దస్త్రం పూజ ఘనంగా నిర్వహించడంతోపాటు దస్త్రం పై గంధం పసుపు కుంకుమ పుష్పాలతో లక్ష్మీ అష్టోత్తర శతనామావళి వంటి విశిష్ట పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాంబాబు మాట్లాడుతూ ఎల్ఐసి(ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్న ఖాతాదారులు ఆర్థిక భద్రత , క్షేమం కలగాలని ఆకాంక్షిస్తూ నిర్వహించే పూజా కార్యక్రమమే దస్త్రం పూజ అని వివరించారు. ఈ పూజ ద్వారా పాలసీ పత్రాలు సురక్షితంగా ఉండడంతో పాటు ఆర్థికంగా మంచి జరుగుతుందని అన్నారు. వ్యాపార అభివృద్ధి రంగంలో ఎల్ఐసి పాలసీదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుని విశిష్ట సేవలు అందిస్తుందని అన్నారు. పూజ కార్యక్రమంలో అచ్యుతాపురం మెరైన్ సీఐ సాదు సింహాద్రి నాయుడు పాల్గొన్నారు.

## పవిత్ర ఆలయ ప్రాంగణంలో

# మాంసాహార విందు కలకలం

- భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని టీడీపీ నేతల ఆగ్రహం


- నిందితులపై కఠిన చర్యలకు డిమాండ్..

పోలీసులకు ఫిర్యాదు నియోజవర్గ కన్వీనర్ "కొప్పిశెట్టి వెంకటేష్"









**నక్కపల్లి, ఏప్రిల్ 13, ప్రజా ప్రతిభ ఏప్రిల్ 13:**
ఉత్తరాంధ్రలోని ప్రాచీన పుణ్యక్షేత్రంగా పేరొందిన ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మాంసాహార విందు ఏర్పాటు చేయడం కలకలం రేపింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతిఏటా స్వామివారి వార్షిక కళ్యాణం ఘనంగా జరిగే ఈ ఆలయానికి లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఆలయ ప్రాంగణంలో జరిగే శుభకార్యాల్లో సంప్రదాయంగా శాఖాహార విందులే ఆనవాయితీగా వస్తోంది.

**వైసీపీ నేత సోదరుడి వివాహంలో ఘటన**

అయితే, నిన్న రాత్రి ఎస్. రాయవరం మండలానికి చెందిన వైసీపీ నాయకుడు, వైస్ ఎంపీపీ అప్పన్న సోదరుడి వివాహ వేడుకల సందర్భంగా ఆలయ సన్నిధిలోనే మాంసాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పాయకరావుపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ కంబాల జోగులు సహా పలువురు వైసీపీ నాయకులు హాజరై మాంసాహారం సేవించినట్లు స్థానికులు తెలిపారు.

**భక్తుల ఆవేదన.. టీడీపీ ఫైర్**

ఈ ఘటనతో భక్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పవిత్ర ఆలయ ప్రాంగణంలో మాంసాహార విందు ఏర్పాటు చేయడం అత్యంత దారుణమని పాయకరావుపేట టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మండిపడ్డారు. ఘటనపై వెంటనే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

**నక్కపల్లి పోలీసులకు ఫిర్యాదు**

ఈ విషయంపై ఉపమాక సర్పంచ్ వీరబాబు నక్కపల్లి పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళికి ఫిర్యాదు చేశారు. నక్కపల్లి టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పాయకరావుపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు షేక్ మునిసా బేగం, వాసు తదితర టీడీపీ నేతలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు.

# 15న అన్న క్యాంటీన్ ప్రారంభం

**మాడుగుల,ఏప్రిల్ 13 ప్రజా ప్రతిభ:**
ఈ నెల 152 బుధవారం మాడుగులలో రూ.60లక్షలతో ఏర్పాటుచేసిన అన్నాక్యాంటీన్ను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ప్రారంభిస్తారనిటీడీపీ పట్టణ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ తెలిపారు. దీంతో పాటు రూ.60 లక్షలతో పాండవుల చెరువు శంకుస్థాపన, రూ.40లక్షలతో గాంధీ పార్క్ నుండి బాలవినాయక మందిరం మూడు రోడ్ల జంక్షన్ వరకు నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభోత్సవం, రూ.15లక్షలతో తుడుం వీధి నుండి దుర్గాలమ్మ ఆలయం మీదుగా అన్నా క్యాంటీన్ మీదుగా గాంధీ పార్క్ వరకు నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభోత్సవం, రూ.40 లక్షలతో జిల్లా పరిషత్ పాఠశాల ప్రహరీ గోడ ప్రారంభోత్సవంతో పాటు నూకాలమ్మ కాలనీలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవంతో పాటు సుమారు రెండు కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమానికి కూటమి నాయకులు, గ్రామ ప్రజలు



తప్పనిసరిగా కావాలని ఈ కార్యక్రమాలు జయప్రదం చేయాలని లక్ష్మీనారాయణ కోరారు.

# సమస్యల పరిష్కారానికి వీవోఏల ధర్నా



**మాడుగుల,ఏప్రిల్ 13 ప్రజా ప్రతిభ**
తమ సమస్యలు పరిష్కరించాలంటూ సోమవారం మాడుగులలో వెలుగు కార్యాలయం వద్ద వివోఏలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్వాక్రా సభ్యులకు ఎస్ఆర్ఎస్ హాజరు పద్ధతిని రద్దు చేయాలని, రూ.10లక్షల వరకు వడ్డీ రాయితీని వెంటనే అమలు చేయాలని, స్వావలంబన, మహిళా మార్ట్ పేరుతో వసూలు చేసిన డబ్బులు తిరిగి చెల్లించాలని, వివోఏల మూడు నెలల జీతాలు చెల్లించాలని, రూ.పది లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీము వర్తింపు చేయాలని కోరుతూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సుంకరి శ్రీనివాసరావు, డి.వెంకట లక్ష్మి,కుమార్ రాజా, జీ. జగదీశ్వరి, కోన కొండాజీ, బండారు వెంకటలక్ష్మి, బి. జగదీశ్వరి, బి.గంగాభవానీ, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## పలు పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు బాధ్యతలు స్వీకరణ



**నాతవరం, ఏప్రిల్,13, ప్రజా ప్రతిభ.**
మండలంలోని శృంగవరం, ఏపీ.పురం డిప్యూటీ ఎంపీడీవో కే, మూర్తి బాబు చెర్లోపాలెం ఎంపీడీవో ఎం, సత్య శ్రీనివాస్, వైబి అగ్రహారం, వైబి పట్నం హౌసింగ్ ఏఈ ఏ జోగారావు ఈ పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పంచాయతీల్లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని, అలాగే పంచాయతీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. సచివాలయ సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ కూ0ద్ర, అప్పలనాయుడు మాజీ సర్పంచులు బాబులు పంచాయతీ కార్యదర్శి లోవరాజు వి, శ్రీనివాసరావు పారుపల్లి రామచంద్ర మూర్తి,కొండ్రు అప్పారావు వనిమిన రామకృష్ణ బైన మురళి తదితరులు పాల్గన్నారు.

## అమర్నాథ్ కు అండగా బుచ్చయ్యపేట వైసీపీ శ్రేణులు సిద్ధం..

- మండల పార్టీ అధ్యక్షులు జోగా కొండబాబు.



**బుచ్చయ్యపేట, ఏప్రిల్ 13 ప్రజా ప్రతిభ.**
రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఉత్తరాంధ్రకు మూడు తరాలుగా మచ్చలేని నాయకత్వం వహిస్తూ ప్రజల మన్ననలు పొంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో కీలక భూమిక పోషిస్తున్న గుడివాడ అమర్నాథ్ 2016లో ప్రత్యేక రైల్వే జోన్ సాధన కోసం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేసినందుకుగాను కోర్టు ఆరు నెలలు జైలు శిక్ష విధించడం బాధాకరమని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జోగా కొండబాబు తెలిపారు. సోమవారం పెదమదిన లో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో కొండబాబు మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు రైల్వే జోన్ వస్తే ఇక్కడ యువతకు ఉపాధి లభిస్తుందని తద్వారా జీవనోపాధి పొంది ప్రాంతం అభివృద్ధి చెందుతుందనే సదుద్దేశంతో నాడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో అమర్నాథ్ పోరాటం చేశారని తెలిపారు. ఆనాడు విశాఖ ఉక్కు పోరాటం ద్వారా వచ్చిందని అదే బాటలోనే రైల్వే జోన్ కోసం పోరాట బాట పట్టడం జరిగిందని దీనికి జైలు శిక్ష పడడం చాలా బాధాకరమని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధన కోసం పనిచేస్తున్న గుడివాడ అమర్నాథ్ కు బుచ్చయ్యపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అమర్నాథ్ కు అండగా నిలిచేందుకు మండల నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు కదం తొక్కడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలంటూ జిల్లా కలెక్టర్‌కు ఆకులా ఫౌండేషన్ విజ్ఞప్తి...



**బుచ్చయ్యపేట, ఏప్రిల్ 13, ప్రజా ప్రతిభ.**
గ్రామీణ ప్రాంతాల్లో అర్హత కలిగిన దివ్యాంగులకు సంబంధించిన స్లాట్ రద్దు ప్రక్రియలో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటోందని ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆకుల ఫౌండేషన్ అధినేత ఆకుల నాగేశ్వరరావు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.గ్రామీణ ప్రాంతాల్లోని దివ్యాంగులలో చాలా మంది నిరక్షరాస్యులు కావడం వల్ల స్లాట్ బుకింగ్ సమయంలో సరైన అవగాహన లేకపోవడం తో పాటు అనుకోకుండా పొరపాట్లు జరగడం కారణంగా స్లాట్ రద్దు కావడం లేదని ఈ తప్పులను సరిదిద్దుకోవడానికి ఇప్పటికే బుక్ అయిన స్లాట్‌ను రద్దు చేయాల్సి వస్తోంది. అయితే, స్లాట్ రద్దు ప్రక్రియలో తీవ్రమైన ఆలస్యం ఏర్పడటంతో అర్హులైన దివ్యాంగులు మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం కోల్పోతున్నారని తెలిపారు.ఈ సమస్య కారణంగా అర్హత కలిగిన దివ్యాంగులు అనవసర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ పరిస్థితి మరింత క్లిష్టంగా ఉందని ఆకుల నాగేశ్వరరావు అన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని తక్షణమే స్పందించి, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి దివ్యాంగులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు ఆకుల ఫౌండేషన్ అధినేత నాగేశ్వరరావు తెలిపారు.

## జేడి.పేట మోదమ్మ ఆలయానికి రూ.25వేల విరాళం



**మాడుగుల,ఏప్రిల్ 13 ప్రజా ప్రతిభ:**
మాడుగుల మండలం జేడి.పేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మోదకొండమ్మ ఆలయానికి మాడుగులకు చెందిన జిల్లా ఐవిఎఫ్ ఆర్యవైశ్య అధ్యక్షులు శ్రీనాథు శ్రీనివాసరావు రూ.25వేల విరాళాన్ని జేడీ. పేట మాజీ సర్పంచ్ కొసిరెడ్డి సుమారు కృష్ణమూర్తికి సోమవారం అందించారు. రూ. 50లక్షలతోమోదకొండమ్మ ఆలయాన్ని నిర్మిస్తున్నామని, దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించాలని కృష్ణమూర్తి కోరారు. కార్యక్రమంలో మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ కోడతల మహేశ్వరరావు పాల్గొన్నారు.

# నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి హెటిరో వరం.. నూతన జనరేటర్ అంకితం

**- జనరేటర్ విరాళం। టీడీపీ, వైసీపీ నేతల చేతుల**

**మీదుగా ప్రారంభం। విద్యుత్ అంతరాయానికి చెక్, రోగులకు నిరంతర సేవలు**






**నక్కపల్లి, ఏప్రిల్ 13, (ప్రజా ప్రతిభ)**

నక్కపల్లిలోని 50 పడకల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి హెట్రో ఫార్మా సంస్థ అందించిన నూతన జనరేటర్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద హెటిరో కంపెనీ ఈ జనరేటర్‌ను విరాళంగా అందజేసింది.పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, హెటిరో కంపెనీ ప్రతినిధులు సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి జనరేటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**విద్యుత్ కోతలకు చరమగీతం**

ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ.. "గ్రామీణ ప్రాంతంలోని ఈ ఆసుపత్రిలో తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడుతుండేది. దీంతో అత్యవసర సేవలు, ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్, వ్యాక్సిన్ నిల్వలకు ఇబ్బంది కలిగేది. హెటిరో అందించిన ఈ నూతన జనరేటర్ వల్ల ఇకపై 24 గంటలూ నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉంటుంది. రోగులకు అత్యవసర వైద్య సేవల్లో ఎలాంటి ఆటంకం ఉండదు" అని తెలిపారు.

**హెటిరో సేవలకు ప్రశంసలు**

కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ జనరేటర్ అందించిన హెటిరో యాజమాన్యాన్ని అభినందించారు. వీసం రామకృష్ణ మాట్లాడుతూ.. కార్పొరేట్ సంస్థలు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు.

హెటిరో ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యమే తమ సంస్థ లక్ష్యమని, భవిష్యత్తులోనూ ఆసుపత్రి అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ జనరేటర్ ఏర్పాటుతో నక్కపల్లితో పాటు చుట్టుపక్కల 20 గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## జన గణన పారదర్శకంగా నిర్వహించండి

## - ఎంపీడీవో శివప్రసాద్..




**బుచ్చయ్యపేట, ఏప్రిల్ 13 ప్రజా ప్రతిభ.**

మండల వ్యాప్తంగా జనగణన నిర్వహించే మొదటి బ్యాచ్ ఎన్యుమనేటర్ లకు సోమవారం తో మూడు రోజులు శిక్షణ పూర్తయిన సందర్భంగా మండల ఎంపీడీవో కే శివప్రసాద్ నారాయణ మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో పారదర్శకంగా వ్యవహరించాలని ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా జనగణన నిర్వహించాలని ఎన్యూమనేటర్లకు అందించిన 34 ప్రశ్నలతో కూడిన ప్రశ్నావళిని పూర్తి చేయాల్సి ఉంటుందని పూర్తి అవగాహనతో కూడి తప్పులు లేకుండా అన్ని అంశాలను పరిశీలించి సర్వేలో పొందుపరచాలని తెలిపారు.

## నక్కపల్లిలో వరుస

## కార్యక్రమాల్లో పాల్గొన్న వైఎస్ఆర్‌సీపీ నేతలు

**- నూతన ఎమ్మార్వోకు చిరు సత్కారం,**

**రాజయ్యపేటలో బాధిత కుటుంబానికి పరామర్శ**





**నక్కపల్లి, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ) :**

నక్కపల్లి మండలంలో సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పలు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండల రెవెన్యూ అధికారిని (ఎమ్మార్వో) ఘనంగా సత్కరించడంతో పాటు, రాజయ్యపేట గ్రామంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నూతన

**ఎమ్మార్వోకు ఘన స్వాగతం**

నక్కపల్లి మండల రెవెన్యూ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారికి వైఎస్ఆర్‌సీపీ నాయకులు చిరు సత్కారం నిర్వహించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గొర్ల గోవిందరావు, సీనియర్ నాయకుడు పొడగట్ల పాపారావు, జడ్పీటీసీ సభ్యురాలు కాసులమ్మ, మండల వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

నూతన అధికారికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులకు పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా నేతలు హామీ ఇచ్చారు.

**రాజయ్యపేటలో పరామర్శ**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి వీసం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు గొర్ల గోవిందరావు, జడ్పీటీసీ సభ్యురాలు కాసులమ్మ తదితర నేతల బృందం రాజయ్యపేట గ్రామానికి చేరుకుంది.

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వైసీపీ కార్యకర్త పైడితల్లి సోదరుడు యజ్జల అమ్మోరయ్య కుటుంబాన్ని నాయకులు పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు.

## 17న శ్రీ నూకంబిక అమ్మవారి 'నెల పండుగ'



**బుచ్చయ్యపేట, ఏప్రిల్ 13, ప్రజా ప్రతిభ.**

మండలంలో ఉన్న కేపీ అగ్రహారంలో కొలువై ఉన్న శ్రీ నూకంబిక అమ్మవారి నెల పండుగ మహోత్సవం ఈనెల 17వ తేదీన అత్యంత వైభవంగా జరగనుంది. ఈ వేడుకకు సంబంధించి ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

**ముఖ్య విశేషాలు:**

?విశేష పూజలు: 17వ తేదీ తెల్లవారుజాము నుంచే అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు మరియు ప్రత్యేక అలంకరణలు నిర్వహించనున్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి పసుపు, కుంకుమలు, పూలు మరియు నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకోనున్నారు.ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ వారు ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశారు.ఈ నెల పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని కేపీ అగ్రహారం గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ధర్మకర్తలు కోరారు. సాయంత్రం వేళ ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు మరియు భజనలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

## పాత అన్నసముద్రం

## గ్రామంలో చెరువు వివాదం తీవ్రం

**- గ్రామానికి ముప్పు అంటూ రోడ్డెక్కిన రైతులు, మహిళలు**





**యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, ఏప్రిల్ 13,(ప్రజా ప్రతిభ).**

త్రిపురాంతకం మండలంలోని పాత అన్నసముద్రం గ్రామంలో చెరువు వివాదం మరింత ముదురుతోంది. గ్రామానికి సమీపంలో ఉన్న చెరువును అక్రమంగా చేపల చెరువులుగా మార్చుతున్నారని ఆరోపిస్తూ గ్రామస్థులు ఆందోళనలను ఉధృతం చేశారు. ఈ క్రమంలో మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసనలు వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలు చెబుతున్న వివరాల ప్రకారం, ఈ చెరువు గ్రామానికి ప్రధాన నీటి వనరుగా ఉండటమే కాకుండా భూగర్భ జలాల నిల్వకు కూడా ఉపయోగపడుతోంది. అయితే అక్రమంగా చేపల పెంపకం చేపట్టడం వల్ల చెరువు పర్యావరణ సమతుల్యత దెబ్బతినడంతో పాటు, చెరువు బండలు బలహీనపడే ప్రమాదం ఉందని వారు అంటున్నారు. దీంతో ఎప్పుడు అయినా చెరువు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని గ్రామస్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇక ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. వెంటనే అక్రమ కార్యకలాపాలను నిలిపివేసి చెరువును రక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.గ్రామంలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో స్థానిక అధికారులు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఇరు వర్గాల వారితో చర్చలు జరిపి సమస్యను శాంతియుతంగా పరిష్కరించే ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్టు సమాచారం.ఇప్పటికైనా సంబంధిత శాఖలు స్పందించి చెరువును పరిరక్షించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## వివాహ వేడుకకు

## హాజరైన కేపీ నాగార్జునరెడ్డి



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 13,(ప్రజా ప్రతిభ ):**

మార్కాపురం జిల్లా, బేస్తవారిపేట మండలం, పాపాయిపల్లె గ్రామంలో నిర్వహించిన వివాహ వేడుక ఆనందోత్సాహాల నడుమ జరిగింది. గ్రామానికి చెందిన దెయ్యాల వెంకట నరసయ్య, సాలమ్మ దంపతుల కుమార్తె వివాహ కార్యక్రమానికి గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి హాజరయ్యాడు.ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించాడు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి, శు భాకాంక్షలు తెలిపాడు. గ్రామస్థులు, బంధువులతో కలసి వేడుకలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నాడు.వివాహ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా నిర్వహించబడగా, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వేడుకలో సాంప్రదాయ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.కుటుంబ సభ్యులు అతిథులకు సత్కారం అందించి ఆతిథ్యాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న అన్నా రాంబాబు





**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 13,(ప్రజా ప్రతిభ):**

విజయవాడలో నిర్వహించిన వివాహ మహోత్సవాల్లో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే , మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ప్రతి కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మెలిగి, శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విజయవాడ పట్టణంలోని రాణి గారి తోటలోని స్వగృహంలో శాగం నరసింహరెడ్డి, జయలక్ష్మి దంపతుల కుమారుడు గణేష్ రెడ్డి వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన అన్నా రాంబాబు, వధువు లావణ్యతో కలిసి వధూవరులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి ఆనందంలో భాగస్వామ్యమయ్యారు.వివాహ వేడుకలో పాల్గొన్న అతిథులతో ముచ్చటిస్తూ, కుటుంబ బంధాలను మరింత బలపరచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, బంధుమిత్రులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే గిద్దలూరు నియోజకవర్గం గిద్దలూరు మండలం యన్.బయనపల్లె గ్రామంలో నడిపి ఓబులేసు, మహాలక్ష్మమ్మ దంపతుల కుమారుడు, నరహరి వివాహ వేడుకలో కూడా అన్నా రాంబాబు పాల్గొన్నారు. వధువు హారతితో కలిసి వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్థులతో కలిసిమెలిసి మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకున్నారు. స్థానిక ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం మరోసారి స్పష్టమైంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వివాహం అనేది రెండు మనసుల కలయిక మాత్రమే కాకుండా రెండు కుటుంబాల కలయిక అని అన్నారు. కుటుంబ వ్యవస్థ సమాజానికి బలమైన పునాది అని, పరస్పర గౌరవం, ప్రేమతో జీవితం ముందుకు సాగాలని సూచించారు. యువజంటలు సహనంతో, పరస్పర అవగాహనతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న వివాహ వేడుకల్లో సంప్రదాయాలకు ఇచ్చే ప్రాధాన్యం ప్రత్యేకమని పేర్కొన్నారు. పెద్దల ఆశీర్వాదం, కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగే ఈ వేడుకలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని చెప్పారు. ప్రతి కుటుంబంలో ఆనందం, ఐక్యత నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు విశేషంగా పాల్గొన్నారు.

## బొల్లా పోలమ్మకు నివాళులు అర్పించిన కేపీ.నాగార్జున రెడ్డి

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 13,(ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, పూసలపాడు గ్రామానికి చెందిన, మాజీ ఎంపిటిసి బొల్లా పోలమ్మ మృతితో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఆమె పార్థివ దేహానికి గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జ్ కేపీ నాగార్జున రెడ్డి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పోలమ్మ గ్రామాభివృద్ధికి చేసిన సేవలను ఆయన గుర్తుచేసుకు న్నారు. స్థానిక ప్రజల సమస్యల పరిష్కారంలో ఆమె ఎప్పుడూ ముందుండి పనిచేసినట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజలతో



సన్నిహితంగా మెలిగి, అందరి మన్ననలు పొందిన నాయకురాలిగా ఆమె నిలిచారని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్సిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలమ్మకు నివాళులు అర్పించారు. ఆమె మృతితో గ్రామానికి తీరని లోటు ఏర్పడిందని పలువురు అభిప్రాయపడ్డారు.కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.

# బీసీల హక్కుల సాధన కోసం రామచంద్ర యాదవ్

## ఆమరణ దీక్షకు, అఖిల భారత యాదవ మహా సంఘం మద్దతు

### జాతీయ చైర్మన్ పిన్నిక లక్ష్మి ప్రసాద్ యాదవ్

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 13, (ప్రజా ప్రతిభ):

రాష్ట్రంలో బీసీ వర్గాల హక్కుల సాధన, అట్టడుగు వర్గాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు అఖిల భారత యాదవ మహా సంఘం ఘన మద్దతు ప్రకటించింది. బోడే రామచంద్ర యాదవ్ చేపట్టిన ఈ దీక్షకు తమ సంఘం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుందని సంఘం క్రమశిక్షణ కమిటీ జాతీయ చైర్మన్ పిన్నిక లక్ష్మి ప్రసాద్ యాదవ్ స్పష్టం చేశారు. బీసీవై పార్టీ ఆవరణలో కొనసాగుతున్న దీక్షా శిబిరాన్ని అఖిల భారత యాదవ మహా సంఘం జాతీయ అధ్యక్షుడు బొసగాని లక్ష్మయ్య యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పుటూరి పేరయ్య యాదవ్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ బొడ్డు రమేష్ యాదవ్ తదితర నాయకులు సందర్శించారు. దీక్షా శిబిరం వద్ద నాయకులు రామచంద్ర యాదవ్ ను కలిసి సంఘీభావం వ్యక్తం చేసి, ఆయన చేపట్టిన ఉద్యమం న్యాయబద్ధమైనదని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీ వర్గాలు ఎన్నో దశాబ్దాలుగా సామాజిక, ఆర్థిక, రాజకీయ పరమైన అన్యాయాలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభాలో పెద్ద శాతం ఉన్నప్పటికీ బీసీలకు తగిన ప్రాతినిధ్యం, అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. బీసీ వర్గాల పరిరక్షణకు ప్రత్యేకంగా బీసీ రక్షణ చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ చట్టం ద్వారా బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో హక్కులు, అవకాశాలు భద్రపరచాలని సూచించారు. అమరావతి రాజధాని పరిధిలో వివిధ బీసీ కులాలకు వెయ్యి ఎకరాల భూమిని కేటాయించడం ద్వారా ఆర్థిక స్వావలంబనకు దోహదం చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం అత్యవసరమని, సుమారు యాభై శాతం వరకు రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలు, మండలాలు, జిల్లాపరిషత్ స్థాయిలో బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వకపోతే సమాన న్యాయం సాధ్యం కాదని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా సమాజ హితం కోసం జరుగుతున్న ఈ దీక్షకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. తమ సంఘంలో ఉన్న సభ్యులు వివిధ రాజకీయ పార్టీలలో ఉన్నప్పటికీ, బీసీల సమస్యల విషయంలో ఐక్యంగా నిలబడతామని నాయకులు స్పష్టం చేశారు. అంశాల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని రామచంద్ర యాదవ్ చేపట్టిన ఈ పోరాటానికి సంఘం తరఫున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పద్మజ యాదవ్ తో పాటు పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు. సమాజంలో మహిళల పాత్ర కీలకమని, బీసీ మహిళల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు అవసరమని వారు అభిప్రాయపడ్డారు. ఇటీవల జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో



విజయం సాధించిన నవీన్ యాదవ్ కు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న అంగిరేకుల రామరాజు యాదవ్, గొరిపర్తి శ్రీనివాస్ యాదవ్, సుబ్బారావు యాదవ్, భూపతి యాదవ్, గొర్ల శంకర్ యాదవ్ తదితరులు కూడా ఈ దీక్షకు సంఘీభావం తెలిపారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, కమిటీ సభ్యులు కలిపి సుమారు వందకు పైగా మంది ఈ మద్దతు కార్యక్రమానికి హాజరై ఐక్యతను చాటారు. దీక్షా శిబిరం వద్ద నినాదాలు చేస్తూ బీసీల హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న రామచంద్ర యాదవ్ ను సంఘ సభ్యులు దుస్సాలువులు, బొకేలు అందజేసి అభినందించారు. ఆయన ఆరోగ్యం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూనే, ఆయన లక్ష్య సాధనకు తాము అండగా ఉంటామని తెలిపారు. బీసీ వర్గాల హక్కుల కోసం జరుగుతున్న ఈ ఆమరణ దీక్ష రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. వివిధ సామాజిక సంస్థలు, ప్రజా సంఘాలు ఈ ఉద్యమానికి మద్దతు తెలుపుతున్నాయి. ప్రభుత్వం తక్షణమే స్పందించి బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## అనుమతులు లేకుండా మార్కాపురంలో ఎగ్జిబిషన్ నిర్వహణ

### భద్రతా నిబంధనలకు విరుద్ధంగా

### సాగుతున్న ప్రదర్శనపై ఆందోళనలు




మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 13,(ప్రజా ప్రతిభ):

మార్కాపురం పట్టణంలో అనుమతులు లేకుండానే ఎగ్జిబిషన్ నిర్వహణ కొనసాగుతున్న ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ అధికారుల అనుమతులు లేకపోయినా నిర్వాహకులు ఇష్టానుసారంగా నడుపుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ శాఖ, అగ్నిమాపక శాఖల నుండి ఎటువంటి అనుమతులు పొందలేదని సంబంధిత అధికారులు స్పష్టంచేస్తున్నప్పటికీ, ఎగ్జిబిషన్ మాత్రం నిరాటంకంగా కొనసాగుతోంది. ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉండే ప్రాంతంలో ఈ ప్రదర్శన నిర్వహించడంపై భద్రతా పరమైన అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అగ్నిప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైతే తగిన భద్రతా ఏర్పాట్లు లేవని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాత్కాలిక షెడ్లు, విద్యుత్ కనెక్షన్లు, జనసందోహం వంటి అంశాలు ప్రమాదాలకు దారితీయవచ్చని వారు హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉండగా, పోలీసుల నుండి అనుమతి లభించిందనే సమాచారం వినిపిస్తున్నా, ఇతర శాఖల అనుమతులు లేకుండా కార్యక్రమం నిర్వహణ ఎలా అనుమతించబడిందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సంబంధిత శాఖల మధ్య సమన్వయం లోపం స్పష్టంగా కనిపిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. లక్షల రూపాయల ఆదాయం ఆశిస్తూ నిర్వాహకులు భద్రతా ప్రమాణాలను పక్కన పెట్టారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల ప్రాణ భద్రత కంటే ఆర్థిక లాభాలకే ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎగ్జిబిషన్‌పై తక్షణమే సమగ్ర తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రజల భద్రతను కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పోలీసుల తనిఖీలు, భయంతో అదుపు తప్పిన బైక్

### ముగ్గురు యువకులకు స్వల్ప గాయాలు

మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):

మార్కాపురం జిల్లా, పొదిలి పట్టణంలో వాహనాల తనిఖీలు జరుగుతున్న సమయంలో చోటుచేసుకున్న ఘటనలో ముగ్గురు యువకులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వివరాల్లోకి వెళ్తే,, పెద్ద బస్టాండ్ సెంటర్ వద్ద ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో ఒకే బైక్‌పై ముగ్గురు యువకులు వేగంగా అక్కడికి చేరుకున్నారు. పోలీసులను గమనించిన వారు భయంతో ఒక్కసారిగా దిశ మార్చుకుని ఒన్‌వే రోడ్డులోకి ప్రవేశించారు. అదుపు కోల్పోయిన బైక్ ముందున్న బారికేడ్‌ను ఢీకొని కిందపడింది. దీంతో ముగ్గురు యువకులు రోడ్డుపై పడిపోయి స్వల్ప గాయాలకు గురయ్యారు. ఘటనను గమనించిన పోలీసులు వెంటనే స్పందించి యువకులను లేపి పోలీస్ వాహనంలో ఎక్కించి వైద్య సహాయం అందించారు. గాయాలు తీవ్రముగా లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఈ విషయం తెలిసిన యువకుల కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే, ఒకే బైక్‌పై ముగ్గురు ప్రయాణించడం, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వంటి చర్యలే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు. రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.







## కోట్లల్లో మోసం.. వందల

## కుటుంబాలు కష్టాల్లో, స్టేషన్ ముందర బాధితులు

### - సబ్సిడీ రుణాల పేరుతో భారీ మోసం బయటపడింది.







మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 13,(ప్రజా ప్రతిభ):

మార్కాపురం జిల్లా, పొదిలి మండలం, రాములవీడు గ్రామంలో వెలుగులోకి వచ్చిన సబ్సిడీ రుణాల మోసం కేసు రోజురోజుకు తీవ్రతరమవుతోంది. కోట్ల రూపాయల మేరకు జరిగిన ఈ మోసం వందలాది కుటుంబాలను ఆర్థికంగా దెబ్బతీసింది. తమకు న్యాయం చేయాలని కోరుతూ బాధితులు భారీగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుంటున్నారు. స్టేషన్ పరిసరాలు బాధితులతో కిక్కిరిసిపోయిన పరిస్థితి నెలకొంది. గ్రామానికి చెందిన గుంటూరి మేరిబాబు అనే వ్యక్తి ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు ఇప్పిస్తానని చెప్పి ప్రజలను నమ్మబలికాడు. తక్కువ సమయంలోనే రుణాలు మంజూరు చేయిస్తానని చెప్పి, గ్రామాల్లో విశ్వాసం సంపాదించుకున్నాడు. ఈ విశ్వాసాన్ని ఉపయోగించుకుని బాధితుల ఇండ్ల పత్రాలను తనఖాగా పెట్టించి రుణాలు పొందేలా చేశాడని ఆరోపణలు ఉన్నాయి. సబ్సిడీ పేరుతో లక్షకు ఇరవై శాతం కమీషన్ ఇస్తానని చెప్పి మరింత ఆకర్షించాడు. తక్కువ వడ్డీతో పాటు సబ్సిడీ కూడా వస్తుందని నమ్మిన ప్రజలు అతని మాటలు నమ్మి తమ డాక్యుమెంట్లన్నీ అప్పగించారు. అతను సూచించిన విధంగా ప్రైవేట్ బ్యాంకుల్లో రుణాలు తీసుకొని వచ్చిన మొత్తాన్ని పూర్తిగా అతనికే ఇచ్చినట్లు బాధితులు చెబుతున్నారు. అయితే రుణాలు మంజూరైన తర్వాత సబ్సిడీ డబ్బులు ఇవ్వకుండా మేరిబాబు తప్పించుకున్నాడని బాధితులు ఆరోపిస్తున్నారు. రుణాల చెల్లింపులు జరగకపోవడంతో బ్యాంకులు నోటీసులు జారీ చేశాయి. ఇప్పుడు రుణాలు వెంటనే చెల్లించాలంటూ ఒత్తిడి తెస్తున్నాయని, లేకపోతే ఇండ్లను సీజ్ చేసి తాళాలు వేస్తామని హెచ్చరిస్తున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితులతో అనేక కుటుంబాలు తీవ్ర ఆందోళనలో ఉన్నాయి. తమ ఇండ్లు కోల్పోతామనే భయంతో రోజులు గడుపుతున్నారు. కొందరు అప్పులు తీర్చలేక వేరే మార్గాలు వెతుక్కుంటుండగా, మరికొందరు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని బాధితులు చెబుతున్నారు. ఈ ఘటనలో అత్యంత విషాదకర పరిణామం కూడా చోటుచేసుకుంది. మోసానికి గురై తీవ్రంగా నష్టపోయిన ఒక బాధితుడు మానసిక వేదనను తట్టుకోలేక నిందితుడి ఇంటి ముందు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. మిగతా బాధితుల్లో భయం, ఆగ్రహం మరింత పెరిగాయి. ప్రకాశం, మార్కాపురం, బాపట్ల జిల్లాల్లో కూడా ఇదే విధంగా మోసపోయిన వారు ఉన్నట్లు సమాచారం అందుతోంది. ఈ కేసు పరిధి మరింత విస్తరించే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. బాధితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటంతో కేసు ప్రాధాన్యత సంతరించుకుంది. బాధితులు చెప్పిన వివరాల ప్రకారం, ప్రైవేట్ బ్యాంకుల సాయంతో ఈ మోసం జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బ్యాంకుల్లో రుణాలు మంజూరు చేసే ప్రక్రియలో నిబంధనలు సక్రమంగా పాటించలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బ్యాంకుల పాత్రపై కూడా విచారణ జరపాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం. బాధితుల నుండి మరిన్ని ఫిర్యాదులు స్వీకరిస్తూ పూర్తి స్థాయి విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కేసులో సంబంధితులెవరైనా ఉన్నా వారిపై కూడా చర్యలు తీసుకుంటామని పోలీసులు సంకేతాలు ఇస్తున్నారు. మోసపోయిన బాధితులు తమకు న్యాయం చేయాలని, నిందితుడిని త్వరగా పట్టుకొని తమ డబ్బులు తిరిగి పొందేలా చూడాలని కోరుతున్నారు. ప్రభుత్వం కూడా ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ప్రస్తుతం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ ట్రావెల్స్






మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్, ఏప్రిల్ 13 (ప్రజా ప్రతిభ):

మార్కాపురం పట్టణంలో ప్రైవేట్ ట్రావెల్స్ నిర్లక్ష్యం బయటపడింది. ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు కలిగే పరిస్థితుల్లో బస్సులను నడుపుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. మార్కాపురం నుంచి బెంగుళూరు వెళ్లాల్సిన ఎస్ఎల్ఎన్ఎస్‌టి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఫ్రంట్ అద్దం పగిలిపోయిన స్థితిలోనే ప్రయాణం కొనసాగించేందుకు యత్నించడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం మార్కాపురం నుంచి బయలుదేరాల్సిన బస్సు వద్దకు వచ్చిన ప్రయాణికులు, బస్సు ముందు అద్దం పూర్తిగా పగిలిపోయినట్లు గమనించారు. ఈ పరిస్థితుల్లో ప్రయాణం ప్రమాదకరమని భావించిన వారు వెంటనే అభ్యంతరం వ్యక్తం చేశారు. డ్రైవర్, సిబ్బంది నిర్లక్ష్యంగా స్పందించడంతో ప్రయాణికుల ఆగ్రహం మరింత పెరిగింది. ఈ ఘటనపై ప్రయాణికులు మార్కాపురం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పందించి బస్సును స్టేషన్‌కు తరలించారు. అనంతరం పరిస్థితిని పరిశీలించిన సిఐ సుబ్బారావు, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆ బస్సులో ప్రయాణం చేయడం సరికాదని స్పష్టం చేశారు. ప్రయాణికుల కోసం మరొక సురక్షిత వాహనాన్ని ఏర్పాటు చేయాలని ట్రావెల్స్ నిర్వాహకులకు సూచించారు. దీంతో ట్రావెల్స్ నిర్వాహకులు మరమ్మత్తులు చేసిన మరో బస్సును ఏర్పాటు చేసినట్లు సమాచారం. అయితే, మొదటిగా పగిలిన అద్దంతోనే బస్సును నడిపించేందుకు ప్రయత్నించడం తీవ్ర నిర్లక్ష్యంగా భావించిన ప్రయాణికులు బాధ్యత గల అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనతో ప్రైవేట్ ట్రావెల్స్ పై మరింత పర్యవేక్షణ అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రయాణికుల ప్రాణాలను పణంగా పెట్టే విధంగా వాహనాలను నడిపే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఐపిఎల్ నేపథ్యంలో క్రికెట్ బెట్టింగ్‌పై కఠిన చర్యలు

### - మార్కాపురం జిల్లాల్లో పోలీసుల విస్తృత డ్రైవ్.



మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 13, (ప్రజా ప్రతిభ):

మార్కాపురం జిల్లా,ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతున్న నేపథ్యంలో ప్రకాశం మరియు మార్కాపురం జిల్లాల్లో క్రికెట్ బెట్టింగ్‌ను అరికట్టేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు ప్రారంభించారు. జిల్లాలో పెరుగుతున్న ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్ కార్యకలాపాలను నియంత్రించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి తమ తమ పరిధిలోని అనుమానాస్పద ప్రాంతాలపై దృష్టి సారించాయి. హోటళ్లు, లాడ్జ్‌లు, డార్మెంటరీలు, టీ దుకాణాలు, బార్లు, హాస్టళ్లు, ఎల్‌ఈడి స్క్రీన్‌లు ఉన్న షాపులు, అలాగే యువత గుంపులుగా చేరే ప్రదేశాల్లో సోదాలు చేపట్టారు. ముఖ్యంగా క్రికెట్ మ్యాచ్‌ల సమయంలో గోప్యంగా నిర్వహించే బెట్టింగ్ కేంద్రాలను గుర్తించేందుకు ప్రత్యేక నిఘా వ్యవస్థను అమలు చేస్తున్నారు. తనిఖీల సమయంలో అనుమానాస్పదంగా గుంపులుగా కూర్చొని మొబైల్ ఫోన్లను వినియోగిస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. వారి మొబైల్ ఫోన్లలో క్రికెట్ బెట్టింగ్‌కు సంబంధించిన యాప్‌లు, ట్రాన్సాక్షన్ వివరాలు, చాట్ గ్రూపులు ఉన్నాయా అనే దిశగా పరిశీలనలు నిర్వహించారు. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా జరిగే బెట్టింగ్ కార్యకలాపాలను గుర్తించేందుకు సాంకేతిక నిఘాను కూడా వినియోగిస్తున్నారు. బెట్టింగ్ నిర్వహించే నిర్వాహకులు, ప్రోత్సహించే వ్యక్తులు, మధ్యవర్తులు, అలాగే పాల్గొనే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని వివిధ యాప్‌లు, సోషల్ మీడియా గ్రూపుల ద్వారా బెట్టింగ్ ప్రలోభాలకు గురి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువతలో పెరుగుతున్న బెట్టింగ్ అలవాటుపై పోలీసులు ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న మొత్తాలతో ప్రారంభమయ్యే ఈ బెట్టింగ్ అలవాటు క్రమంగా పెద్ద మొత్తాల నష్టాలకు దారితీస్తుందని, అప్పుల పాలయ్యే పరిస్థితులు ఏర్పడతాయని పేర్కొన్నారు. అనేక కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్న ఉదాహరణలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రజలు క్రికెట్‌ను కేవలం వినోదంగా మాత్రమే చూడాలని, అక్రమ కార్యకలాపాల వైపు మళ్లకూడదని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు, నిరుద్యోగ యువత ఈ తరహా యాప్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. తక్షణ లాభాల ఆశతో ఈ దారిలో వెళ్లడం భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతుందని హెచ్చరించారు. గతంలో బెట్టింగ్‌కు పాల్పడిన వ్యక్తులపై ఇప్పటికే ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, అలాంటి వారిని గుర్తించి మళ్లీ ఈ కార్యకలాపాలకు పాల్పడకుండా కట్టడి చేస్తామని తెలిపారు. గుంపులుగా కూర్చొని మొబైల్ ఫోన్ల ద్వారా బెట్టింగ్ నిర్వహించే వారిని గుర్తించేందుకు సీసీ కెమెరాలు, ఇంటెలిజెన్స్ సమాచారాన్ని వినియోగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా నిరంతర తనిఖీలు కొనసాగుతాయని, ఎక్కడైనా బెట్టింగ్ జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు కూడా బాధ్యతతో వ్యవహరించి ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు. ఎవరైనా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు లేదా పాల్గొంటున్నట్లు తెలిసిన వెంటనే 112 లేదా 100 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. క్రికెట్ పట్ల ఉన్న ఆసక్తిని అక్రమ మార్గాల్లోకి మళ్లించకుండా కేవలం క్రీడాస్ఫూర్తితో ఆస్వాదించాల్సిన అవసరం ఉందని పోలీసులు మరోసారి స్పష్టం చేశారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు ఈ ప్రత్యేక డ్రైవ్‌ను మరింత కఠినంగా కొనసాగించనున్నట్లు తెలిపారు.

# జగనన్న మావిగన్ దెబ్బకు, అమరావతి దోపిడీ ముఠా విలవిల

## - ట్రోలింగ్ ఆగి, ట్రెండింగ్‌గా మారిన మావిగన్ ప్రతిపాదన
## - రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠభరిత చర్చకు తెరలేపిన జగనన్న

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 13,(ప్రజా ప్రతిభ ):**




మార్కాపురం వైస్సార్సీపీ టౌన్ సెక్రటరీ, కుందురు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాజధాని అంశం మరోసారి రాష్ట్ర రాజకీయాల్లోనే కాదు, ఆర్థిక, సామాజిక రంగాల్లోనూ కీలక చర్చగా మారింది. గతంలో అమరావతి నిర్మాణంపై సాగిన తీవ్ర వాదోపవాదాలు ఇప్పుడు కొత్త దిశలోకి మళ్లాయి. ఒకే ప్రాంతంలో భారీ వ్యయంతో రాజధాని నిర్మాణం చేపట్టాలా, లేక ఇప్పటికే అభివృద్ధి చెందిన నగరాలను అనుసంధానిస్తూ సమతుల్య అభివృద్ధి దిశగా ముందుకు సాగాలా అన్న ప్రశ్న మళ్లీ ముందుకు వచ్చింది. ఈ చర్చ మధ్యలో మావిగన్ ప్రతిపాదన ఒక ప్రత్యామ్నాయ దారిగా రూపుదిద్దుకుని రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు నగరాలను అనుసంధానిస్తూ పారిశ్రామిక, పరిపాలనా, వాణిజ్య కారిడార్‌గా అభివృద్ధి చేయాలనే ఆలోచనకు మావిగన్ అనే పేరు వచ్చింది. మచిలీపట్నం 'మా', విజయవాడ 'వి', గుంటూరు 'గన్' అనే మూడు భాగాల కలయికతో ఈ పేరు ఏర్పడింది. మొదట వినిపించినప్పుడు ఇది వ్యంగ్యాలకు గురైంది. సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్‌కు దారితీసింది. అయితే అదే ప్రతిపాదన ఇప్పుడు లోతైన చర్చలకు దారి తీస్తూ ట్రెండింగ్ అంశంగా మారడం గమనార్హం. అమరావతి నిర్మాణానికి సంబంధించిన ఖర్చుల అంచనాలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఒక్కో చదరపు అడుగు నిర్మాణానికి భారీగా ఖర్చు అవుతుందని అంచనాలు వెలువడుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికే వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయని లెక్కలు చెబుతున్నాయి. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం లక్షల కోట్లకు చేరుకునే అవకాశముందని ఆర్థిక విశ్లేషకులు భావిస్తున్నారు. ఇంత భారీ వ్యయాన్ని భరించేందుకు అప్పులు చేయాల్సి వస్తే, భవిష్యత్తులో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో మావిగన్ ప్రతిపాదన తక్కువ వ్యయంతో ఎక్కువ ఫలితాలు సాధించే మార్గంగా కొందరు భావిస్తున్నారు. ఇప్పటికే మచిలీపట్నంలో సముద్ర పోర్టు అభివృద్ధి అవకాశాలు ఉన్నాయి. విజయవాడ రాష్ట్రంలో ముఖ్య రవాణా కేంద్రంగా నిలిచింది. గన్నవరం విమానాశ్రయం ద్వారా వైమానిక రవాణా సౌకర్యం అందుబాటులో ఉంది. గుంటూరు పరిపాలనా, విద్యా, వ్యవసాయ రంగాల్లో కీలక స్థానం కలిగి ఉంది. ఈ మూడు నగరాలను అనుసంధానిస్తే సహజంగానే ఒక అభివృద్ధి అక్షం ఏర్పడుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ కారిడార్ పరిధి సుమారు వంద కిలోమీటర్లలోనే ఉండటం మరో ప్రత్యేకత. ఈ ప్రాంతాన్ని ప్రత్యేక అభివృద్ధి జోన్‌గా ప్రకటిస్తే తక్కువ సమయంలోనే పారిశ్రామిక, వాణిజ్య, సేవా రంగాల్లో విస్తృత అభివృద్ధి సాధ్యమవుతుందని అంచనాలు ఉన్నాయి. రహదారులు, రైల్వేలు, జాతీయ రహదారులు, సముద్ర మార్గాలు, విమాన సదుపాయాలు ఇప్పటికే ఉండటం వల్ల కొత్తగా భారీ మౌలిక వసతులు సృష్టించాల్సిన అవసరం తక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. మావిగన్ ప్రతిపాదనకు పరిశ్రమల రంగం నుంచి సానుకూల సంకేతాలు వస్తున్నాయి. లాజిస్టిక్స్, గిడ్డంగులు, ఎగుమతులు, ఆహార ప్రాసెసింగ్, వస్త్ర పరిశ్రమలు, సమాచార సాంకేతిక రంగాల్లో పెట్టుబడులకు ఇది అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తుందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ముఖ్యంగా పోర్టు, రోడ్డు, రైలు, విమాన మార్గాలు ఒకే ప్రాంతంలో అందుబాటులో ఉండటం వల్ల సరుకు రవాణా ఖర్చులు తగ్గే అవకాశముంది. రియల్ ఎస్టేట్ రంగంలో ఇప్పటికే కదలికలు ప్రారంభమైనట్లు సమాచారం. మచిలీపట్నం నుంచి గుంటూరు వరకు విస్తరించిన ప్రాంతాల్లో భూములపై డిమాండ్ పెరుగుతోందని స్థానిక వర్గాలు చెబుతున్నాయి. భవిష్యత్తులో ఈ ప్రాంతం పారిశ్రామిక కేంద్రంగా మారుతుందనే అంచనాలతో పెట్టుబడిదారులు ముందుకు వస్తున్నట్లు తెలుస్తోంది. రాజకీయంగా ఈ అంశం తీవ్ర చర్చకు దారితీసింది. మొదట ఈ ప్రతిపాదనను వ్యంగ్యంగా తీసుకున్న వారు, ఇప్పుడు దాని ప్రభావాన్ని గమనించి విమర్శలను ముమ్మరం చేయడం కనిపిస్తోంది. పేరుపై చేసిన విమర్శలు తగ్గి, ఇప్పుడు వ్యక్తిగత విమర్శలకు దారితీస్తున్న పరిస్థితి ఉంది. అసలు అభివృద్ధి అంశాన్ని పక్కన పెట్టి చర్చను వేరే దారికి మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రజల్లో మాత్రం విభిన్న స్పందనలు కనిపిస్తున్నాయి. ఒకే ప్రాంతంలో అభివృద్ధి కేంద్రీకృతం కావడం వల్ల ప్రాంతీయ అసమానతలు పెరిగే ప్రమాదం ఉందని కొందరు అభిప్రాయపడుతున్నారు. మావిగన్ లాంటి విస్తృత అభివృద్ధి నమూనా ద్వారా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు సమాన అవకాశాలు లభిస్తాయని వారు భావిస్తున్నారు...

## దర్శిలో ఘనంగా నూతన గృహప్రవేశ మహోత్సవం
### - నాగ మల్లేశ్వరి చేతుల మీదుగా ప్రారంభం.



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 13, (ప్రజా ప్రతిభ):**



ప్రకాశం జిల్లా, దర్శి పట్టణంలో కనుమల రవీంద్ర చంద్ర, కల్పనాల నూతన గృహప్రవేశ మహోత్సవం అత్యంత వైభవంగా, సంప్రదాయ శోభతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హాజరైన వైస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నాగ మల్లేశ్వరి చేతుల మీదుగా నూతన గృహప్రవేశ ప్రారంభం జరగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సొంత ఇంటి కల నెరవేరడం ప్రతి కుటుంబానికి ఒక గొప్ప మైలురాయిగా పేర్కొన్నారు. కుటుంబ బంధాలు, ఆనందాలు నిలిచే నిలయంగా ఈ గృహం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కనుమల రవీంద్ర చంద్ర, కల్పనా కుటుంబం సుఖశాంతులతో, ఐశ్వర్యంతో ముందుకు సాగాలని అభినందించారు. కార్యక్రమానికి హాజరైన అతిథులను కుటుంబ సభ్యులు ఆత్మీయంగా స్వాగతించి, సంప్రదాయ విందు భోజనాలను ఏర్పాటు చేశారు. హాజరైన ప్రతి ఒక్కరికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ గృహప్రవేశ మహోత్సవం ఆనందం, ఆత్మీయత, సంప్రదాయ సోయగాలను కలగలిపి ఘనంగా ముగిసింది.

## మీకోసం వేదికతో ప్రజలకు న్యాయం వైపు పోలీసుల ముందడుగు



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 13,(ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, పోలీసు విభాగం ప్రజలకు చేరువ కావాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న "మీకోసం" కార్యక్రమం మరోసారి ప్రజల విశ్వాసాన్ని పొందింది. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై తక్షణ స్పందనతో పాటు, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలనే ఉద్దేశంతో సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పోలీసు అధికారి వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు డిఎస్పీ నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదిదారులతో అధికారులు ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను ఓర్పుగా విని, ప్రతి ఫిర్యాదును సవివరంగా నమోదు చేసి పరిష్కార మార్గాలను అన్వేషించారు. ఈ సందర్భంగా మొత్తం 39 ఫిర్యాదులు నమోదు కావడం గమనార్హం. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉపాధి సంబంధిత సమస్యలు, ఆన్‌లైన్ మోసాలు, భూ వివాదాలు వంటి విభిన్న అంశాలపై ప్రజలు తమ విన్నపాలను తెలియజేశారు. అధికారులు ప్రతి ఫిర్యాదును గంభీరంగా పరిగణించి, చట్టపరమైన పరిధిలో వేగవంతమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి ఆలస్యం జరగకుండా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ప్రత్యక్షంగా మాట్లాడించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి బాధితుడికి న్యాయం జరిగేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. జిల్లా కేంద్రానికి రాలేని ప్రజలు కూడా తమ సమస్యలను సమీప పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, ఉప విభాగ కార్యాలయాల్లో తెలియజేయవచ్చని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఈ వేదికను మరింత బలోపేతం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సీఐ సుబ్బారావు, పామూరు సీఐ వినోద్ కుమార్, కంభం సీఐ మల్లికార్జున రావు, ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీసుల ఈ చొరవతో బాధితుల్లో నమ్మకం పెరుగుతుండగా, "మీకోసం" కార్యక్రమం నిజమైన ప్రజా వేదికగా మారుతోంది.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న జంకె వెంకట రెడ్డి



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 13,(ప్రజా ప్రతిభ):**

మార్కాపురం పట్టణంలో జరిగిన రెండు శుభవేడుకల్లో, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే , మాజీ ఏపీఐఐసి చైర్మన్ జంకె వెంకట రెడ్డి పాల్గొని, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. స్థానికంగా జరిగిన ఈ కార్యక్రమాలు సామాజిక ఐక్యతను ప్రతిబింబించాయి. భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ కృష్ణారావు కుమార్తె ఎంగేజ్మెంట్ వేడుక ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హాజరైన జంకె వెంకట రెడ్డి, నూతన దంపతులకు ఆశీర్వాదాలు అందించి, కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. అదేవిధంగా, మార్కాపురం పట్టణంలోని మాధవి గార్డెన్ లో పఠాన్ గులాబ్ భాషా సాహెబ్, కుమారుడు తాసీఫ్ అలీ ఖాన్ వివాహ వేడుకలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వివాహ వేడుకలకు హాజరైన జంకె వెంకట రెడ్డి, వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఈ రెండు కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా జంకె వెంకట రెడ్డి సామాజిక సౌహార్ధం, పరస్పర గౌరవం ఎంత ముఖ్యమో ప్రస్తావించారు. స్థానిక నాయకులు, అభిమానులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వలిమా వేడుకలో పాల్గొన్నా అన్నా రాంబాబు



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 13,(ప్రజా ప్రతిభ):**

మార్కాపురం పట్టణంలో వలిమా వేడుక ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మాధవి గార్డెన్ ఇన్ లో పఠాన్ గులాబ్ బాషా కుమారుడు వలిమా కార్యక్రమం సంతోష వాతావరణంలో జరిగింది. ఈ వేడుకకు గిద్దలూరు మాజి ఎమ్మెల్యే , మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన దంపతులు పఠాన్ తౌషిఫ్ అలీ ఖాన్, ఆసియా దంపతులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకకు పెద్ద ఎత్తున బంధువులు, స్నేహితులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు హాజరై సందడి చేశారు. వలిమా వేడుకలో అతిథులకు ఆతిథ్యం అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, ప్రముఖులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, ఏప్రిల్ 13( ప్రజా ప్రతిభ)**

మండల పరిధిలోని గొట్లగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక కులానికో, వర్గానికో పరిమితమైన నాయకుడు కాదని, దేశమంతటికీ దిశానిర్దేశం చేసిన మహనీయుడని కొనియాడారు. "చదువుకో, సంఘటితమవ్వు, పోరాడు" అనే ఆయన నినాదాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అనన్యసామాన్యమని, రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి అని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నారాయణ, ఆలీ, మైఖేల్, సరోజ, జానీ, శ్రీను, భాస్కర్ రెడ్డి, వెంగళరెడ్డి,జేబు,నాయబ్ రసూల్ , హైమావతి, జ్యోతి,సూజత,బేగం,గౌసియ బేగం,కిషోర్,సిఆర్పి చెన్నయ్య గ్రామ పెద్దలు, పాఠశాల కమిటీ సభ్యులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిబంధనలు మీరితే 'జైలు'కే..
### - ఎస్సై రాజేష్ హెచ్చరిక

**మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, ఏప్రిల్ 13 ( ప్రజా ప్రతిభ)**

రోడ్డు నిబంధనల ఉల్లంఘనదారులపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారి విషయంలో ఇకపై ఎలాంటి మినహాయింపులు ఉండవని, దొరికితే నేరుగా జైలుకు పంపుతామని ఎస్సై సూరెడ్డి రాజేష్ ఘాటుగా హెచ్చరించారు. పెద్ద బస్టాండ్లో వాహన తనిఖీల్లో భాగంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు. కేవలం జరిమానాతో వదిలిపెట్టే రోజులు పోయాయని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే కౌన్సెలింగ్‌తో పాటు నేరుగా రిమాండ్‌కు తరలిస్తాం అని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి, లేని పక్షంలో జరిమానాలు తప్పవు. ?రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఐపీఎల్ బెట్టింగ్ రాయుళ్లకు ఎస్ఐ సూరెడ్డి రాజేష్ స్ట్రాంగ్ వార్నింగ్
### - క్రికెట్ బెట్టింగ్ ఆడితే బెండు తీస్తాం



**మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, ఏప్రిల్ 13 ( ప్రజా ప్రతిభ):**

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు సి రాజేష్ సూచనలతో ఎస్సై రాజేష్ తమ సిబ్బందితో పట్టణమంతటా గాలింపు ముమ్మరం చేశారు. బెట్టింగ్ ఆడుతూ దొరికితే చట్టపరమైన చర్యలు తప్పవు అని ఒకసారి కేసు నమోదైతే భవిష్యత్తు, కెరీర్ సర్వనాశనం అవుతాయి అని తెలియజేశారు. పట్టణ శివారు ప్రాంతాల్లోని హోటళ్లు, రెస్టారెంట్లు, లాడ్జీలు, చివరకు టీ కొట్టుల వద్ద కూడా సిబ్బందితో నిఘా పెట్టాం. బెట్టింగ్ అనేది ఒక విషవలయం. ఉన్న ఆస్తి పోవడమే కాకుండా, అప్పుల ఊబిలో కూరుకుపోయి కుటుంబాలను రోడ్డున పడేయకండి. ఆటను ఆటలా చూడండి, జూదంగా మార్చకండి. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు మీ తల్లిదండ్రుల కన్నీటికి కారణం కాకూడదు. బెట్టింగ్ ఆడినా, ఆడించినా పోలీసులు వదలరు. మీ చుట్టుపక్కల బెట్టింగ్ జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి అని తెలియజేశారు

## యర్రగొండపాలెం అక్రమ కార్యకలాపాలపై పోలీసుల దాడులు

**యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, ఏప్రిల్ 13,(ప్రజా ప్రతిభ).**



యర్రగొండపాలెం మండలంలోని రాచకొండ గ్రామ సమీప కొండల్లో అక్రమ కార్యకలాపాలు సాగుతున్నట్లు వచ్చిన సమాచారంతో పోలీసులు విస్తృతంగా దాడులు చేపట్టారు. సీఐ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆపరేషన్‌లో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 25,400 నగదు, కొన్ని బైకులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి, నిందితులను విచారిస్తున్నట్లు వెల్లడించారు. ఈ అక్రమ వ్యవహారంలో ఇంకా కొందరు వ్యక్తులు పాల్గొన్నట్టు అనుమానం వ్యక్తం చేస్తున్న పోలీసులు, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆటోలో మరిచిపోయిన బంగారం
### - 24 గంటల్లో గుర్తించిన మార్కాపురం పోలీసులు.

**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 13, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురంలో పోలీసులు వేగవంతమైన చర్యలతో మరోసారి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టారు. ఆటోలో మరిచిపోయిన విలువైన బంగారు ఆభరణాలను కేవలం 24 గంటల్లో గుర్తించి బాధితురాలికి అప్పగించి ప్రశంసలు అందుకున్నారు. మార్కాపురంలోని చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బొమ్మనబోయిన జ్యోతి తన పుట్టింటికి వచ్చింది. వేడుకలు ముగిసిన అనంతరం తిరిగి స్వగ్రామమైన హనుమంతునిపాడు మండలం మల్లవరం గ్రామానికి వెళ్లేందుకు బస్టాండుకు ఆటోలో బయలుదేరింది. ఈ క్రమంలో చీరలతో పాటు సుమారు రెండున్నర లక్షల విలువైన బంగారు ఆభరణాలు ఉన్న సంచిని ఆటోలోనే మరిచిపోయింది. బస్టాండ్‌కు చేరుకున్న తరువాత విషయం గుర్తించిన జ్యోతి వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసులు అప్రమత్తమై విచారణ ప్రారంభించారు. సీసీటీవీ దృశ్యాలు, ఆటో వివరాలను సేకరించి గంటల వ్యవధిలోనే సంబంధిత ఆటోను గుర్తించారు. ఆటోను గుర్తించిన తరువాత అందులో ఉన్న చీరలు, బంగారు ఆభరణాలను సురక్షితంగా స్వాధీనం చేసుకుని బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా సీఐ సుబ్బారావు మాట్లాడుతూ ప్రజల ఆస్తి రక్షణ పోలీసుల బాధ్యత అని తెలిపారు. పోలీసుల తక్షణ స్పందన, చురుకైన చర్యలపై స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు. పోగొట్టుకున్న ఆస్తి తిరిగి లభించడంతో బాధితురాలు ఆనందం వ్యక్తం చేసింది.



# పశ్చిమాసియా సంక్షోభం ఎఫెక్ట్...

### నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు



**ముంబై:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ఈక్విటీ మార్కెట్లు సోమవారం నష్టాలతో ముగిశాయి. అయితే, ఇంట్రా డే కనిష్ఠాల నుంచి సూచీలు అనూహ్యంగా కోలుకున్నాయి. ముఖ్యంగా రక్షణ రంగ షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించడం మార్కెట్‌కు కొంత ఊరటనిచ్చింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 702.68 పాయింట్లు నష్టపోయి 76,847.57 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 207.95 పాయింట్లు తగ్గి 23,842.65 వద్ద ముగిసింది.

రోజు ప్రారంభంలో భారీ నష్టాల్లోకి జారుకున్న సూచీలు, రెండో అర్ధభాగంలో ట్రేడింగ్ పుంజుకోవడంతో నష్టాలను చాలా వరకు తగ్గించుకోగలిగాయి. పశ్చిమాసియాలో పరిణామాలను ఇన్వెస్టర్లు నిశితంగా గమనిస్తుండటంతో మార్కెట్‌లో అప్రమత్తత కొనసాగింది. ఇది ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది.

రంగాల వారీగా చూస్తే, ఆటో, ఆయిల్ అండ్ గ్యాస్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి ఎక్కువగా కనిపించింది. ఎఫ్ఎంసీజీ, ఐటీ రంగాల షేర్లు కూడా బలహీనంగా ఉన్నాయి. అయితే, మెటల్ ఇండెక్స్ మిగతా రంగాలతో పోలిస్తే తక్కువ నష్టాలతో నిలిచింది. అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో నిఫ్టీ ఇండియా డిఫెన్స్ ఇండెక్స్ రాణించడం గమనార్హం. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఐసీఐసీఐ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లాభపడగా, మారుతీ సుజుకీ, ఇండిగో, బజాజ్ ఫైనాన్స్, టీసీఎస్ వంటి షేర్లు 4.6 శాతం వరకు నష్టపోయాయి.

ప్రధాన సూచీల్లాగే బ్రాడర్ మార్కెట్లు కూడా నష్టాల్లోనే ముగిశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.54 శాతం, స్మాల్‌క్యాప్ 0.38 శాతం మేర నష్టపోయాయి. సాంకేతికంగా నిఫ్టీకి 23,900 వద్ద తక్షణ నిరోధం ఉందని, దిగువన 23,500 – 23,600 స్థాయిలు కీలక మద్దతు జోన్‌గా ఉన్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ఎయిరిండియా ఉద్యోగులకు టాటా బంపరాఫర్..

### పనితీరు ఆధారంగా కంపెనీ షేర్లు




**న్యూఢిల్లీ:** నష్టాల్లో ఉన్న విమానయాన సంస్థ ఎయిరిండియాను లాభాల బాట పట్టించేందుకు టాటా గ్రూప్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థ పురోభివృద్ధిలో ఉద్యోగులను భాగస్వాములను చేస్తూ, వారిలో ఉత్సాహం నింపేందుకు 'పెర్ఫార్మెన్స్-లింక్డ్ స్టాక్ ఆప్షన్స్ (పీఎస్ఓపీ) పథకాన్ని ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. దీని ద్వారా ఉద్యోగుల ఉత్పాదకతను పెంచి, సంస్థ వృద్ధికి బాటలు వేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

సోమవారం లైవ్‌మింట్ ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం ఈ కొత్త పథకానికి 'పీఎస్ఓపీ 2026' అని పేరు పెట్టారు. ఫిబ్రవరి 13న జరిగిన సర్వసభ్య సమావేశంలో దీనికి ఆమోదం లభించింది. ఈ ప్లాన్ కింద పైలట్లు, ఇంజనీర్లు, సీనియర్ మేనేజ్‌మెంట్ సహా అర్హులైన ఉద్యోగులకు కంపెనీ స్టాక్ ఆప్షన్లు కేటాయిస్తారు. ఉద్యోగులు ఈ షేర్లను రూ.4 ముఖ విలువ నుంచి, కేటాయింపు సమయంలోని మార్కెట్ విలువ మధ్యలో కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. "ఎయిరిండియా, దాని అనుబంధ సంస్థల్లో ప్రస్తుతం, భవిష్యత్తులో పనిచేసే అర్హులైన ఉద్యోగుల పనితీరుకు ప్రతిఫలం ఇవ్వడం, సంస్థ వృద్ధికి, లాభదాయకతకు దోహదపడేలా వారిని ప్రేరేపించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ప్రతిభావంతులను ఆకర్షించడం, నిలుపుకోవడం కూడా దీని లక్ష్యం" అని సమావేశ తీర్మానంలో పేర్కొన్నారు. ఏప్రిల్ 6న కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు సమర్పించిన వివరాల ప్రకారం ఈ పథకం కింద కంపెనీ మొత్తం షేర్ క్యాపిటల్‌లో 0.25 శాతానికి సమానమైన సుమారు 22.71 కోట్ల స్టాక్ ఆప్షన్లను కొత్త షేర్లుగా జారీ చేయనున్నారు. ఈ పథకంలో షేర్ల కేటాయింపునకు 1 నుంచి 5 సంవత్సరాల వెస్టింగ్ పీరియడ్ ఉంటుంది. అంటే ఉద్యోగులు దీర్ఘకాలం సంస్థతో కొనసాగేలా టాటా ప్రోత్సహిస్తోంది. అయితే, పనితీరు ఆధారంగానే షేర్ల కేటాయింపు ఉంటుంది. సంస్థ నిర్దేశించుకున్న అంతర్గత లక్ష్యాలలో 85 శాతం కంటే తక్కువ సాధిస్తే, ఉద్యోగులు కేవలం సగం షేర్లను మాత్రమే పొందే అవకాశం ఉంటుందని నివేదిక స్పష్టం చేసింది. ఎవరికి, ఎన్ని షేర్లు, ఏ ధరకు కేటాయించాలనేది నామినేషన్, రెమ్యూనరేషన్ కమిటీ నిర్ణయిస్తుంది. ఇప్పటికే దేశంలోని లిస్టెడ్ ఎయిర్‌లైన్స్ అయిన ఇండిగో, స్పైస్‌జెట్, అలాగే ప్రైవేటు సంస్థ ఆకాశ ఎయిర్‌లలో ఇలాంటి ఉద్యోగుల స్టాక్ ఆప్షన్ పథకాలు అమల్లో ఉన్నాయి. 2022 జనవరిలో ప్రభుత్వం నుంచి ఎయిరిండియాను టాటా గ్రూప్ కొనుగోలు చేసినప్పుడు కూడా దాదాపు 8,000 మంది ఉద్యోగులకు షేర్లను కేటాయించారు. ఇదిలా ఉంటే... ఎయిరిండియా సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ మార్చి 30న తన పదవికి రాజీనామా చేసినా, కొత్త వ్యక్తి బాధ్యతలు చేపట్టే వరకు కొనసాగనున్నారు. ఈ నాయకత్వ మార్పు సమయంలోనే కంపెనీ ఈ కీలక నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

# 2027 నుంచి కొత్త 'కేఫ్' నిబంధనలు..

### ఆటోమొబైల్ రంగానికి కేంద్రం భారీ ఊరట




**న్యూఢిల్లీ:** దేశీయ ఆటోమొబైల్ పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. 2027 నుంచి 2032 మధ్య కాలానికి వర్తించే కార్పొరేట్ యావరేజ్ ఫ్యూయల్ ఎఫిషియెన్సీ (జూఖీజు) నిబంధనలను సడలిస్తూ కొత్త ముసాయిదాను విడుదల చేసింది. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ)తో సంప్రదింపులు జరిపి విద్యుత్ మంత్రిత్వ శాఖ ఈ సవరించిన ముసాయిదాను సిద్ధం చేసింది. గతంలో ప్రతిపాదించిన కఠినమైన లక్ష్యాల స్థానంలో దశలవారీగా నిబంధనలను కఠినతరం చేసే విధానాన్ని ప్రభుత్వం ఎంచుకుంది.

'కేఫ్-2027'గా పిలిచే ఈ కొత్త నిబంధనలు 2027 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయి. 2032 ఆర్థిక సంవత్సరం వరకు క్రమంగా వీటిని కఠినతరం చేస్తారు. దేశ వాతావరణ, ఇంధన లక్ష్యాలకు అనుగుణంగా ఆటోమొబైల్ రంగాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలో ఇది మూడో దశ. గతంలో 2025 సెప్టెంబర్‌లో విడుదల చేసిన ముసాయిదాతో పోలిస్తే తాజా ఫ్రేమ్‌వర్క్‌లో కంపెనీలకు మంచి వెసులుబాటు కల్పించారు.

కొత్త ముసాయిదాలో ఉద్గారాల లెక్కింపునకు సంబంధించిన ఫార్ములాను మార్చారు. దీనివల్ల గతంలో ప్రతిపాదించిన దానికంటే వాహనాలు కొంచెం ఎక్కువ ఇంధనాన్ని వినియోగించుకోవడానికి వీలు కలుగుతుంది. బరువైన వాహనాలకు గతంలో ఉన్న ప్రయోజనాన్ని తగ్గిస్తూ, అన్ని రకాల వాహనాలకు దాదాపు ఒకే విధమైన నిబంధనలను తీసుకురావడం ఈ ముసాయిదాలోని మరో ముఖ్యమైన అంశం.

ఎలక్ట్రిక్, హైబ్రిడ్ వాహనాలకు పెద్దపీట

ఈ కొత్త నిబంధనల్లో ఎలక్ట్రిక్, హైబ్రిడ్ వాహనాలకు ప్రభుత్వం భారీగా ప్రోత్సాహం కల్పించింది. ఈ వాహనాలకు సూపర్ క్రెడిట్స్ ఇచ్చారు. దీని ప్రకారం ఒక కంపెనీ ఫ్లీట్ ఉద్గారాలను లెక్కించేటప్పుడు ఒక ఎలక్ట్రిక్ లేదా హైబ్రిడ్ కారును ఒకటి కంటే ఎక్కువ వాహనంగా పరిగణిస్తారు. ప్లగ్-ఇన్ హైబ్రిడ్, ఫ్లెక్స్-ఫ్యూయల్ హైబ్రిడ్ వాహనాలకు ఇంకా అధిక మల్టిప్లయర్‌లు లభించనున్నాయి.

## సన్‌రైజర్స్ కొత్త బౌలర్ల

# వికెట్ల జాతర...

### రాజస్థాన్‌పై అద్భుత విజయం

**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అదరగొట్టింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి, రాజస్థాన్ రాయల్స్‌పై 57 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌లో కెప్టెన్ ఇషాన్ కిషన్ మెరుపులు, ఆ తర్వాత బౌలింగ్‌లో కొత్త ముఖాలు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ మాయాజాలంతో సన్‌రైజర్స్ అద్భుత ప్రదర్శన చేసింది.

సన్‌రైజర్స్ నిర్దేశించిన 217 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ ఇన్నింగ్స్ పేకమేడలా కూలింది. ఇన్నింగ్స్ తొలి ఓవర్ వేసిన ప్రఫుల్ హింగే... రెండో బంతికి వైభవ్ సూర్యవంశీ (0), నాలుగో బంతికి ధ్రువ్ జురెల్ (0), ఆరో బంతికి ప్రిటోరియస్‌ను (0) పెవిలియన్‌కు పంపాడు. ఒకే ఓవర్లో మూడు వికెట్లు తీసి రాజస్థాన్‌ను





కోలుకోలేని దెబ్బ తీశాడు.

ఆ వెంటనే రెండో ఓవర్లో యశస్వి జైస్వాల్ (1)ను సాకిబ్ హుస్సేన్ ఔట్ చేయగా, తన తర్వాతి ఓవర్లో కెప్టెన్ రియాన్ పరాగ్ (4)ను కూడా హింగే పెవిలియన్ చేర్చాడు. దీంతో రాజస్థాన్ కేవలం 9 పరుగులకే 5 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది.

ఈ దశలో డోనోవాన్ ఫెరీరా (44 బంతుల్లో 69; 7 ఫోర్లు, 3 సిక్సర్లు), రవీంద్ర జడేజా (32 బంతుల్లో 45; 5 ఫోర్లు) అద్భుతంగా పోరాడారు. ఆరో వికెట్‌కు 118 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పి జట్టును ఆదుకున్నారు. వీరిద్దరి పోరాటంతో రాజస్థాన్ గెలుపుపై కొద్దిసేపు ఆశలు రేకెత్తాయి.

అయితే, ఈ జోడీని సాకిబ్ హుస్సేన్ విడదీయడంతో రాజస్థాన్ పతనం మళ్లీ మొదలైంది. చివర్లో తుషార్ దేశ్‌పాండే (11 బంతుల్లో 25; 3 సిక్సర్లు) మెరుపులు మెరిపించినా, అప్పటికే ఆలస్యమైంది. ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ చెరో 4 వికెట్లతో రాజస్థాన్ పతనాన్ని శాసించారు. ఎషాన్ మలింగ 2 వికెట్లు పడగొట్టాడు. చివరకు రాజస్థాన్ 19 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌట్ అయింది.

అంతకుముందు, టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్ ఫీల్డింగ్ ఎంచుకోవడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్ ప్రారంభించింది. తొలి ఓవర్లోనే అభిషేక్ శర్మ (0) డకౌట్‌గా వెనుదిరిగినా, కెప్టెన్ ఇషాన్ కిషన్ (44 బంతుల్లో 91; 8 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసక బ్యాటింగ్‌తో చెలరేగాడు. రాజస్థాన్ బౌలర్లను లక్ష్యంగా చేసుకుని బౌండరీలు, సిక్సర్లతో హోరెత్తించాడు. శతకానికి చేరువలో అతను ఔటయ్యాడు.

ఆ తర్వాత హెన్రిచ్ క్లాసెన్ (26 బంతుల్లో 40; 1 ఫోర్, 3 సిక్సర్లు), నితీశ్ కుమార్ రెడ్డి (13 బంతుల్లో 28; 4 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడారు. ముఖ్యంగా నితీశ్ తన చిన్న ఇన్నింగ్స్‌లో 4 సిక్సర్లు బాది స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. చివర్లో సలీల్ అరోరా (13 బంతుల్లో 24) కూడా రాణించడంతో సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 216 పరుగుల భారీ స్కోరు సాధించింది. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ 2 వికెట్లు తీశాడు. ఇక సన్ రైజర్స్ హైదరాబాద్ తన తదుపరి మ్యాచ్ ను ఈ నెల 18న చెన్నై సూపర్ కింగ్స్ తో సొంతగడ్డపై ఆడనుంది.



## డగౌట్‌లో సెల్‌ఫోన్.. రాజస్థాన్ రాయల్స్

# టీమ్ మేనేజర్‌కు బీసీసీఐ నోటీసులు



**గౌహతి:** రాజస్థాన్ రాయల్స్ టీమ్ మేనేజర్ రోమి బిందర్ చిక్కుల్లో పడ్డారు. గత శుక్రవారం ఆర్సీబీతో మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఆయన డగౌట్‌లో సెల్‌ఫోన్‌తో కనిపించారు. ఈ ఘటన పట్ల బీసీసీఐ సీరియస్‌గా ఉంది. రోమి బిందర్‌కు ఇవాళ బీసీసీఐ నోటీసులు జారీ చేసింది. ప్రోటోకాల్ ఉల్లంఘనకు పాల్పడినట్లు బిందర్‌పై ఆరోపణలు వస్తున్నాయి. టీమ్ డగౌట్‌లో ప్లేయర్లు ఉండే ప్రదేశంలో మేనేజర్ రోమి బిందర్ సెల్‌ఫోన్ చూస్తున్నట్లు దృశ్యాలు రిలీజ్ అయ్యాయి. పక్కనే కూర్చుకున్న వైభవ్ సూర్యవంశీ .. అతని ఫోన్‌ను తీక్షణంగా చూస్తున్నట్లు ఆ వీడియోలో ఉన్నది. సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ కావడంతో వివాదం ముదిరింది. దీనిపై చర్యలు తీసుకోవాలని మాజీ ఐపీఎల్ చైర్మెన్ లలిత్ మోదీ కూడా డిమాండ్ చేశారు.

బీసీసీఐకి చెందిన యాంటీ కరప్షన్ అండ్ సెక్యూర్టీ యూనిట్(ఏసీఎస్‌యూ) రోమి బిందర్‌కు నోటీసులు జారీ చేసింది. దర్యాప్తులో భాగంగా ఈ చర్యకు పాల్పడింది. అయితే 48 గంటల్లో ఆయన తన వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. దేని కోసం రోమి బిందర్ డగౌట్ ఏరియాలో ఫోన్ పట్టుకున్నారో తన వివరణలో చెప్పాల్సి ఉంటుంది. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టాలని ఏసీఎస్‌యూ విభాగాన్ని ఆదేశించామని, దీనిపై నివేదికను ఇవ్వాలని కోరినట్లు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మెన్ అరుణ్ ధుమాల్ ఓ మీడియాతో తెలిపారు. అయితే ఆరోగ్య కారణాల కోసం బిందర్ ఫోన్ వాడి ఉంటారని భావిసత్ఉన్నారు.

గతంలో ఆర్ఆర్ టీమ్ మేనేజర్‌కు ఆరోగ్య సమస్యలు ఎదరయ్యాయి. నాగపూర్‌లో ఓసారి ఆయన్ను ఆస్పత్రిలో చేర్పించారు. మెడికల్ కారణాల చేత ఆయన తన ఫోన్‌కు డగౌట్‌కు తీసుకెళ్లే వీలు ఉంది, కానీ అక్కడ కూర్చుని ఫోన్‌ను వాడరాదు అని నియమావళి ఉన్నట్లు తెలుస్తోంది. రోమి ఇటీవల 10 కిలోల బరువు తగ్గినట్లు కొన్ని రిపోర్టుల ద్వారా తెలిసింది. అయితే రోమి మెడికల్ కండీషన్‌ను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ అధికారులు చర్యలు తీసుకుంటారని చెబుతున్నారు.

# భారత క్రికెట్‌ను గ్యారీ కిర్‌స్టెన్ మార్చేశాడు..

### అతని కోచింగ్ వల్లే టీమిండియా దశ తిరిగింది: యువీ



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్, భారత క్రికెట్ జట్టు మాజీ కోచ్ గ్యారీ కిర్‌స్టెన్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. 2008 నుంచి 2011 మధ్య కాలంలో భారత జట్టు సాధించిన విజయాల్లో కిర్‌స్టెన్ కీలక పాత్ర పోషించాడని, అతని కోచింగ్ విధానం జట్టు రూపురేఖలనే మార్చేసిందని యువీ గుర్తుచేసుకున్నాడు. ముఖ్యంగా ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం నింపి, వారిని నడిపించిన తీరు అద్భుతమని కొనియాడాడు.

ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్‌తో 'స్టిక్ టు క్రికెట్' అనే పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ యువరాజ్ ఈ విషయాలను పంచుకున్నాడు. కిర్‌స్టెన్ కోచింగ్‌లో భారత జట్టు ఎదిగిన తీరును వివరిస్తూ... "ఆ సమయంలో గ్యారీ కిర్‌స్టెన్ ప్రభావం చాలా ఉంది. మాకు అప్పుడు కావాల్సింది ఒక మంచి వ్యక్తి. మైదానంలో జట్టుగా మెలగాలని చెప్పే వ్యక్తి అవసరం. గ్యారీ ఆ పాత్రను సంపూర్ణంగా పోషించాడు. అతను చాలా కష్టపడి పనిచేసేవాడు" అని తెలిపాడు.

కిర్‌స్టెన్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజునే తమతో చెప్పిన మాటలను యువరాజ్ గుర్తుచేసుకున్నాడు. "కోచ్‌గా వచ్చిన తొలిరోజే, రాబోయే నాలుగేళ్లలో టెస్టులు, వన్డేలు, టీ20లు.. ఇలా మూడు ఫార్మాట్లలోనూ మనం నంబర్ వన్ స్థానానికి చేరుకుంటామని గ్యారీ చెప్పాడు. ఆయన మాటలు విని కొందరు ఆటగాళ్లు ఒకరినొకరు చూసుకున్నారు. 'ఏంటి ఈయన చెప్పేది?' అని ఆశ్చర్యపోయారు. కానీ, ఆస్ట్రేలియా ఆధిపత్యం కొనసాగుతున్న రోజుల్లోనే, అతను చెప్పినట్లు నాలుగేళ్లలో మేము ఆ ఘనత సాధించాం. అతని ఉద్దేశం చాలా గొప్పది. భారత క్రికెట్‌ను కిర్‌స్టెన్ మరో స్థాయికి తీసుకెళ్లాడు" అని యువరాజ్ వివరించాడు.

కోచ్ ఇచ్చే భరోసా ఆటగాళ్లపై ఎంత ప్రభావం చూపుతుందో యువీ తన సొంత అనుభవంతో చెప్పాడు. "గ్యారీ ఎప్పుడూ నాతో, 'నువ్వొక గేమ్ ఛేంజర్. నా మ్యాచ్ విన్నర్ నువ్వే. నువ్వు ఎన్నిసార్లు విఫలమయ్యావన్నది నాకు అనవసరం. వెళ్లి మన కోసం మ్యాచ్ గెలిపించు' అని చెప్పేవాడు. ఈ మాటలు నా ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చేశాయి. జట్టు, కోచ్ నాపై నమ్మకం ఉంచారని అర్థమైంది. 'నువ్వు 20-25 ఓవర్లు బ్యాటింగ్ చేస్తే ఆట స్వరూపమే మారిపోతుంది. వెళ్లి నీ సహజమైన ఆట ఆడు' అని ప్రోత్సహించేవాడు. అతను ఇచ్చిన ఆత్మవిశ్వాసంతోనే నేను స్వేచ్ఛగా ఆడగలిగాను" అని యువీ పేర్కొన్నాడు.

## మహిళల టీ20 వరల్డ్‌కప్..

# 82 కోట్ల ప్రైజ్‌మనీ ప్రకటించిన ఐసీసీ

**దుబాయ్:** ఈ ఏడాది జూన్‌లో మహిళల టీ20 వరల్డ్‌కప్ జరగనున్నది. దీని కోసం ఇవాళ ఐసీసీ ప్రైజ్‌మనీ ప్రకటించింది. వరల్డ్‌కప్‌లో విజేతలకు అందజేసే ప్రైజ్‌మనీని రికార్డు స్థాయిలో పెంచేసింది. రెండు నెలల పాటు ఇంగ్లండ్, వేల్స్‌లో జరిగే వరల్డ్‌కప్ కోసం సుమారు 82 కోట్ల ప్రైజ్‌మనీ ప్రకటించింది ఐసీసీ. గత ఎడిషన్‌తో పోలిస్తే సుమారు 10 శాతం ప్రైజ్‌మనీ పెంచారు. ఈసారి ఈ టోర్నీలో మొత్తం 12 జట్లు పాల్గొననున్నాయి. 2024లో కేవలం 10 జట్లు మాత్రమే పాల్గొన్నాయి. జూన్ 12 నుంచి జూలై 5వ తేదీ వరకు ఏడు వేదికల్లో టోర్నీ జరగనున్నది. లార్డ్స్ మైదానంలో ఫైనల్ మ్యాచ్ ఆడుతారు. గత వరల్డ్‌కప్‌లో ప్రైజ్‌మనీ 74 కోట్లు కాగా, ఈసారి 82 కోట్లు ఇవ్వనున్నారు. వరల్డ్‌కప్ విజేతలు ఈసారి 21.8 కోట్ల ప్రైజ్‌మనీ గెలుచుకుంటారు. ఇక రన్నరప్‌కు 10 కోట్లు ఇవ్వనున్నారు. సెమీఫైనల్లోకి ఎంటరైన జట్లకు 6.29 కోట్లు ఇవ్వనున్నారు. ఇక గ్రూపు మ్యాచ్ ఆడిన ప్రతి జట్టుకు 29 లక్షలు ఇవ్వనున్నారు. ప్రతి జట్టుకు కనీసం రెండు కోట్లు దక్కే అవకాశాలు ఉన్నట్లు ఐసీసీ తన ప్రకటనలో పేర్కొన్నది. జూన్ 12వ తేదీన బర్మింగ్‌హామ్‌లో శ్రీలంక, ఇంగ్లండ్ మధ్య ఫస్ట్ మ్యాచ్ జరుగుతుంది. ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇండియా, ఐర్లాండ్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, పాకిస్థాన్ , స్కాట్‌ల్యాండ్, దక్షిణాఫ్రికా, వెస్ట్ ఇండీస్ కూడా టోర్నీలో ఉన్నాయి. 24 రోజుల్లో మొత్తం 33 మ్యాచ్‌లు ఆడనున్నారు.




# కండలు పెంచి.. కొత్త లుక్‌లో ఎన్టీఆర్

## డ్రాగన్ కోసం ఎన్టీఆర్ కసరత్తులు



**టాకీస్:** జూనియర్ ఎన్టీఆర్ , స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న డ్రాగన్‌పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ న్యూ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అభిమానుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. తాజాగా బయటకు వచ్చిన లుక్‌లో ఎన్టీఆర్ కండలు తిరిగిన దేహంతో, బీస్ట్ మోడ్‌లో కనిపిస్తున్నారు. సన్నని నడుముతో క్లాసిక్ బ్యాక్ డబుల్ బైసెప్స్ పోజ్‌లో ఆయన ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పవర్‌ఫుల్ యాక్షన్ పాత్ర కోసం ఎన్టీఆర్ కఠినమైన ట్రైనింగ్, ప్రత్యేక డైట్‌ను ఫాలో అవుతున్నట్లు తెలుస్తోంది. జిమ్‌లో ప్రాక్టీస్ చేస్తున్న ఫోటోను షేర్ చేస్తూ ఇది కష్టపడి తెచ్చుకున్న కండలు..కొన్నవి కావు.. అని ఆయన రాసిన క్యాప్షన్ కూడా వైరల్ అవుతోంది. ఇటీవల ఎన్టీఆర్ లుక్‌పై కొంత అసంతృప్తి ఏర్పడిందని, దాని వలన షూటింగ్ నిలిచిపోయిందంటూ ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. అయితే దీనిపై చిత్ర నిర్మాతలు స్పష్టత ఇచ్చారు. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, ఇది కేవలం రెగ్యులర్ షెడ్యూల్ బ్రేక్ మాత్రమేనని తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ అనుకున్న ప్రణాళిక ప్రకారమే కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే జోర్డాన్‌లో ఒక షెడ్యూల్ పూర్తయినట్లు సమాచారం. అలాగే హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ ప్రాంతంలో కూడా కీలక సన్నివేశాలు చిత్రీకరించినట్లు తెలుస్తోంది.

## ఏ పర్ఫెక్ట్ మ్యాచ్ సిరీస్‌లో ఆకట్టుకుంటున్న సారా అర్జున్ -ఇషాన్ ఖట్టర్



**టాకీస్:** ప్రస్తుతం సోషల్ మీడియా మొత్తం ఒకే జంట గురించి చర్చించుకుంటోంది. అదే సారా అర్జున్ -ఇషాన్ ఖట్టర్. వీరిద్దరూ కలిసి నటించిన మైక్రో సిరీస్ 'ఏ పర్ఫెక్ట్ మ్యాచ్' ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటూ ట్రెండింగ్‌లో దూసుకుపోతోంది. కేవలం కొన్ని ఎపిసోడ్లతోనే ఈ జంట ఇంటర్నెట్‌లో మోస్ట్ ఫేవరెట్ జోడీగా మారిపోవడం విశేషం. ప్రముఖ దర్శకురాలు జోయా అక్తర్ సహకారంతో రూపొందిన ఈ సిరీస్‌లో ప్రేమకథను ఒక కొత్త కోణంలో చూపించారు. నిత్యజీవితంలో ఎదురయ్యే చిన్న చిన్న సంఘటనలను సెర్చ్ ఇంజిన్ కాన్సెప్ట్‌తో మేళవిస్తూ కథను నడిపించడం ఈ సిరీస్ ప్రత్యేకత. ఇప్పటివరకు విడుదలైన ఎపిసోడ్లు మంచి స్పందనను రాబట్టగా? ప్రతి ఎపిసోడ్‌తో ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరుగుతోంది. ముఖ్యంగా సారా -ఇషాన్ మధ్య ఉన్న నేచురల్ కెమిస్ట్రీ ఈ సిరీస్‌కు ప్రధాన బలం.

## సమ్మర్‌లో మూడు కొత్త సినిమాలు

**టాకీస్:** ఈ వేసవి వేడిలో ప్రేక్షకులకు కూల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించేందుకు టాలీవుడ్‌లో చిన్న సినిమాలు సిద్ధమవుతున్నాయి. విలేజ్ కామెడీ ఎంటర్‌టైనర్స్ నుంచి ప్రేమ కథల వరకు విభిన్న జానర్లతో థియేటర్లలో సందడి చేసేందుకు కొన్ని ఆసక్తికర చిత్రాలు ఏప్రిల్ మూడో వారంలో విడుదలకు రెడీ అయ్యాయి.



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నిర్మాతగా పరిచయం అవుతున్న తొలి చిత్రం తిమ్మరాజుపల్లి టివి. 90ల నాటి నేపథ్యంలో రూపొందిన ఈ విలేజ్ కామెడీ ఎంటర్‌టైనర్ అప్పటి జీవనశైలిని, గ్రామీణ వాతావరణాన్ని గుర్తు చేసేలా ఉండబోతోంది. కొత్త ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దాదాపు కొత్త నటీనటులతో ఈ సినిమాను తెరకెక్కించారు. సాయితేజ్, వేద జలంధర్ హీరో హీరోయిన్లుగా పరిచయం అవుతుండగా, దర్శకుడు వి. మునిరాజు ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా ఏప్రిల్ 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. విభిన్న కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న హీరో తిరువీర్ నటిస్తున్న తాజా చిత్రం పాపం ప్రతాప్. ఈ సినిమాలో పాయల్ రాధాకృష్ణ హీరోయిన్‌గా నటిస్తున్నారు.

ప్రేమించి పెళ్లి చేసుకున్న ఓ జంట జీవితంలో కేవలం నాలుగు రోజుల్లోనే ఎదురయ్యే సమస్యల చుట్టూ కథ తిరుగుతుందని సమాచారం. దర్శకుడు ఎస్పీ దుర్గా నరేశ్ తెరకెక్కించిన ఈ చిత్రంలో అజయ్ ఘోష్, రఘుబాబు, ప్రసాద్ బెహర వంటి నటులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా కూడా ఏప్రిల్ 17న విడుదల కానుంది. యువ హీరో నాగశౌర్య నటించిన 'బ్యాడ్ బాయ్ కార్తీక్' చిత్రం ఈ వారం ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు రామ్ దేశినా తెరకెక్కించిన ఈ యూత్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో హీరోయిన్‌గా విధి నటించింది. దాదాపు మూడు సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న ఈ సినిమా చివరికి విడుదలకు సిద్ధమైంది. ఏప్రిల్ 17న థియేటర్లలో రిలీజ్ కానుండగా, యూత్ ఆడియన్స్‌ను ఆకట్టుకునే అంశాలతో రూపొందిన ఈ మూవీపై మంచి అంచనాలు ఉన్నాయి. ఇదే రోజున 'తెరచాప' అనే మరో చిన్న సినిమా కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం పెద్ద సినిమాల మధ్య చిన్న సినిమాలకు అవకాశాలు తగ్గుతున్నప్పటికీ, మంచి కథ, సహజమైన నటన ఉంటే ప్రేక్షకులు ఆదరిస్తారని మేకర్స్ నమ్ముతున్నారు. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్, యూత్‌ను టార్గెట్ చేస్తూ ఈ సినిమాలు తెరకెక్కడం విశేషం. ఏప్రిల్ మూడో వారం థియేటర్లలో చిన్న సినిమాల సందడి మొదలవుతుండగా, వీటిలో ఏ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందో చూడాలి.



# మనసుకు నచ్చిందే చేస్తున్నా..: తమన్నా


టాకీస్: తమన్నా ఇప్పుడేం చేస్తున్నారు? పెద్దగా కనిపించడం లేదే.. అని సౌత్ ఆడియన్స్ అనుకునేలోపు... నేనొచ్చేశా అంటూ స్పెషల్ స్టేట్‌మెంట్స్ తో వార్తల్లో తళుక్కుమంటున్నారు మిల్కీబ్యూట. సినిమా పతప్ప నాకు వేరే యావ లేదంటున్నారు. కెరీర్‌లో గ్యాప్ వచ్చిన వాళ్లో, కావాలని స్పేస్ తీసుకుని మళ్లీ రీస్టార్ట్ చేసిన వాళ్లో... కెరీర్‌ని మళ్లీ ప్రారంభిస్తున్నట్టుగా ఉంది అని అంటారు. కానీ, ఇప్పుడు ఈ మాటను తమన్నా చెబుతున్నారు. సినిమా కెరీర్ స్టార్ట్ అయిన తర్వాత ఆమె ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతోంది. నేను నటించిన సినిమాలన్నీ వరుసగా రిలీజ్ అవుతున్నాయి. ఏ నటికైనా కెరీర్ స్టార్ట్ అయిన 21 ఏళ్ల తర్వాత ఇంత బిజీగా ఉండటం అదృష్టం. నేను ఆ విషయంలో చాలా లక్కీ ఫెలో... దక్షిణాది పరిశ్రమలో నాకు లభిస్తున్న ఆదరణ చూసి ఆనందంగా ఉంది. అందుకే నేను కూడా సరికొత్త కథలకు, ప్రయోగాత్మక చిత్రాలకు నో చెప్పకుండా ఓకే చేస్తున్నా అని అంటున్నారు తమన్నా. ఎప్పటికప్పుడు కెరీర్‌ని షేప్ చేసుకోవడంలో తమన్నా సూపర్ సక్సెస్ అవుతున్నారన్నది క్రిటిక్స్ మాట. తమన్నా చెప్పినట్టే రెండు దశాబ్దాలుగా ఆమెను సౌత్ ఆడియన్సే ఆదరించారు. సౌత్ ఫ్యామిలీస్‌లో నేనో మెంబర్‌ని అని మిల్కీ బ్యూటీ చెప్పడంలో తప్పేమీ లేదు అన్నది అబ్జర్వర్స్ మాట. ఓ వైపు లేడీ ఓరియంటెడ్ సినిమాలు, స్పెషల్ సాంగులు, ఓటీటీ కథలతో బంపర్ గర్ల్ అనిపించుకుంటున్నారీ లేడీ. ఆ మధ్య ప్రేమ వ్యవహారంతో కాస్త డీవియేట్ అయినట్టు అనిపించినా, ఇప్పుడు రెట్టింపు ఫోకస్‌తో కెరీర్ ని మలచుకుంటున్నారు. ఇదే కాన్‌సెన్‌ట్రేషన్ ఉంటే గనుక, సౌత్‌లో నయన్‌కి తమన్న మంచి పోటీ అవుతారనే మాట కూడా ఉంది.

## రణబాలి సెట్స్‌లోకి అడుగుపెట్టిన విజయ్ దేవరకొండ, రష్మిక



**టాకీస్:** 'రణబాలి' చిత్రంతో జంటగా ప్రేక్షకుల్ని అలరించనున్నారు విజయ్ దేవరకొండ - రష్మిక. వీళ్లిద్దరూ కలిసి నటిస్తున్న ఈ సినిమాని రాహుల్ సంకృత్యాన్ తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా కోసం విజయ్ - రష్మిక తిరిగి సెట్‌లోకి అడుగు పెట్టారు. ఈ ఇద్దరూ వైవాహిక బంధంలోకి అడుగు పెట్టాక కలిసి సెట్‌లోకి రావడం ఇదే తొలిసారి కావడంతో చిత్ర బృందం వారికి స్వాగతం పలికి.. కేక్ కట్ చేయించింది. 1854 - 1978 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని ముస్తాబు చేస్తున్నారు. విజయ్ దీంట్లో టైటిల్ పాత్ర పోషిస్తుండగా.. ఆయన భార్య జయమ్మ పాత్రలో రష్మిక నటిస్తోంది. ఈ సినిమా సెప్టెంబరు 11న థియేటర్లలోకి రానుంది.
ఈ చిత్రానికి సంగీతం: అజయ్ - అతుల్, ఛాయాగ్రహణం: నీరవ్ షా.

## భరతవర్ష్ మూవీతో వస్తోన్న గోపీచంద్




**టాకీస్:** యాక్షన్ హీరో గోపీచంద్ మరో భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. వరుస ఫ్లాప్స్ తర్వాత సాలిడ్ హిట్ కోసం ఎదురుచూస్తున్న ఆయన ఈసారి పూర్తిగా భిన్నమైన కథతో 'భరతవర్ష' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో కొత్త సినిమాను ప్రకటించారు. టైటిల్ గ్లింప్స్ విడుదలయ్యాక సినిమా పై ఒక్కసారిగా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. తాజాగా విడుదలైన గ్లింప్స్ వీడియోలో గోపీచంద్ యోధుడిగా కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. శత్రువులను ధైర్యంగా ఎదుర్కొంటూ యుద్ధరంగంలో విరుచుకుపడే సన్నివేశాలు గూస్‌బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, యాక్షన్ ఎలిమెంట్స్ అన్నీ కలిసి సినిమా గ్రాండ్‌గా ఉండబోతుందనే సంకేతాలు ఇస్తున్నాయి. 'భరతవర్ష' అనే టైటిల్‌కు కూడా ప్రత్యేకమైన అర్థం ఉంది. పురాణాల ప్రకారం భరతవర్షం అంటే హిమాలయాల నుంచి సముద్రం వరకు విస్తరించిన అఖండ భారతదేశాన్ని సూచిస్తుంది. చక్రవర్తి భరతుడి పేరుమీదుగా ఈ పేరు వచ్చినట్లు చరిత్ర చెబుతుంది. ఈ నేపథ్యంలో సినిమా దేశభక్తి, చరిత్ర, మైథాలజీ అంశాలను మేళవించి రూపొందుతున్నట్టు తెలుస్తోంది. ఇండిపెండెన్స్‌కు ముందు జరిగే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. కథలో మైథాలజీ టచ్ కూడా ఉండే అవకాశం ఉందని సమాచారం. ఈ కలయికతో సినిమా మరింత ఆసక్తికరంగా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చిత్రంలో గోపీచంద్ సరసన రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె పాత్ర కూడా కథలో కీలకంగా ఉండబోతుందట. టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నారని, మేకర్స్ ఎక్కడా రాజీ పడటం లేదని తెలుస్తోంది. గోపీచంద్ కెరీర్‌లో ఇది ఒక టర్నింగ్ పాయింట్ మూవీ అవుతుందా అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఇప్పటివరకు వచ్చిన గ్లింప్స్, టైటిల్ ప్రభావం చూస్తే 'భరతవర్ష'తో ఆయన బలమైన కంబ్యాక్ ఇవ్వడం ఖాయం అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సినిమా విడుదల తేదీపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341